




# నేతికేసరి

NETI KESARI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

Click Here
E- Paper

శనివారం 19 - 07 - 2025 హైదరాబాద్ సంపుటి: 16 సంచిక: 169 పేజీలు : 12 వెల : 2/-


## పేదల ఇళ్లు కూల్చడం లేదు..



**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో చూసి పేదల ఇళ్లు కూల్చడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ 21వ తేదీన బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని రంగనాథ్ పేర్కొన్నారు. భావితరాలకు భవిష్యత్‌ని ఇవ్వడం కోసం హైడ్రా పని చేస్తోందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఉద్ఘాటించారు. చెరువులను కాపాడాలనే ఉద్దేశ్యంతో మొదట్లో తాము చాలా దూకుడుగా వెళ్లడంతో చెరువుల ఆక్రమణలు తగ్గాయని గుర్తుచేశారు. హైడ్రా ఏర్పాటు చేసి శుక్రవారం(జులై18)తో ఏడాది పూర్తి అయింది. ఈ సందర్భంగా అంబర్‌పేట్ బతుకమ్మ కుంట వద్ద హైడ్రా ప్రథమ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్, హైదరాబాద్ కలెక్టర్ హరి చందన, మాజీ ఎంపీ వి. హనుమంతురావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సామాజిక కోణంలో చూసి పేదల ఇళ్లు కూల్చడం లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. కబ్జాలు చేసిన వారే హైడ్రాపై విమర్శలు చేస్తున్నారని తెలిపారు. సెప్టెంబర్ 21వ తేదీన బతుకమ్మ కుంటను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని అన్నారు. హైడ్రా అంటే డిమాలీషన్, డెవలప్‌మెంట్ అని అభివర్ణించారు. ఇప్పుడు వెలుగులోకి వచ్చిన బతుకమ్మకుంట శాంపిల్ మాత్రమేనని.. త్వరలో ఎన్నో బతుకమ్మ కుంటలు వెలుగులోకి వస్తాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. ఏడాదిలో

2లో




## రింగ్ రోడ్డు చుట్టూ రైలు

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

తెలంగాణ రవాణా రంగ అభివృద్ధిలో కీలక మైలురాయిగా భావిస్తున్న ఔటర్ రింగ్ రైలు ప్రాజెక్టుకు సంబంధించి తుది లొకేషన్ సర్వే పూర్తి అయింది. ఈ ప్రాజెక్టు అమలులోకి వస్తే, రాష్ట్ర రాజధానిని చుట్టూ కొత్త రైల్వే మార్గం ఏర్పడనుండగా, ఇది దేశంలోనే వినూత్న ప్రయత్నంగా నిలవనుంది. ఔటర్ రింగ్ రైలు మార్గం ప్రధానంగా సికింద్రాబాద్‌ను అనుసంధానించే ఆరు రైలు కారిడార్లతో కలిపి రూపొందించనున్నారు. వాటిలో సికింద్రాబాద్%–%కాజీపేట, వాడి, డోన్, ముర్కడ్, గుంటూరు, కొత్తపల్లి మార్గాలు ఉన్నాయి. ఈ మార్గాలతో అనుసంధానం వల్ల రైల్వే రాకపోకలపై ఉన్న ఒత్తిడి తగ్గుతుంది.

గూడ్స్ రైళ్లకు ప్రత్యామ్నాయ మార్గం.. ఈ రింగ్ రైలు ఏర్పాటు ద్వారా ముఖ్యంగా గూడ్స్ రైళ్లను నగరానికి రాకుండా బైపాస్ చేయవచ్చు. తద్వారా సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ వంటి ప్రధాన స్టేషన్లపై భారం తగ్గే అవకాశం ఉంటుంది. అంతర్రాష్ట్ర రైళ్లు ఈ కొత్త మార్గం ద్వారా సాఫీగా ప్రయాణించగలవు.

మూడు ఎలైన్‌మెంట్‌లతో ప్రతిపాదనలు సిద్ధం.. ప్రాజెక్టు కోసం దక్షిణ మధ్య రైల్వే మూడు వేర్వేరు ఎలైన్‌మెంట్‌లను ప్రతిపాదించింది. వాటిలో ప్రతి దానికీ దూరం, వ్యయం, మలుపుల సంఖ్య, టన్నెళ్ల పొడవు వంటి అంశాలపై స్పష్టమైన అంచనాలు రూపొందించారు. వీటిలో దూరం 392 కిలోమీటర్ల నుంచి 511 కిలోమీటర్ల వరకు ఉండే అవకాశముంది.

నిర్మాణ వ్యయం రూ. 12,000 కోట్ల నుండి రూ. 17,700 కోట్ల వరకు.. ఈ మూడు ప్రతిపాదిత మార్గాల్లో నిర్మాణ వ్యయం రూ.12,070 కోట్ల నుంచి రూ.17,763 కోట్ల వరకు ఉండే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్టు సాంకేతికత, భౌగోళిక పరిస్థితులు, భూసేకరణ పరిస్థితుల ఆధారంగా ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేయనున్నారు.

ఎనిమిది నుంచి పది జిల్లాలకు లాభం– ఔటర్ రింగ్ రైలు మార్గం మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట వంటి జిల్లాలకు అనుసంధానమవుతుంది. కొన్ని ప్రతిపాదనలలో కామారెడ్డి, జనగామ వంటి జిల్లాలూ చేరే అవకాశం ఉంది. దీంతో ప్రజలకు హైదరాబాద్ చేరడం సులభమవుతుంది.

దేశంలోనే తొలిసారి రింగ్ రైలు ప్రాజెక్టు..ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా నగరాన్ని చుట్టూ పూర్తిస్థాయి రింగ్ రైలు నిర్మించిన దాఖలాలు లేవు. బెంగళూరు, చెన్నై, ముంబయిలో శివార్లకు టెర్మినల్స్ నిర్మించినా, హైదరాబాద్ చుట్టూ రింగ్ రైలు నిర్మాణం మాత్రం దేశంలోనే మొదటిసారి

2లో



## భారీ వర్షం

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైన వర్షం నాన్‌స్టాప్‌గా పడుతూనే ఉంది. నగరంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రోడ్లు నదుల్లా మారిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. లోతట్టు కాలనీలు జలమయమయ్యాయి. బంజారాహిల్స్, అమీర్‌పేట్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, మియాపూర్, మలక్‌పేట్, చంచల్‌గూడ, ముషీరాబాద్ వంటి ప్రాంతాల్లో భారీ వర్షం నమోదైంది. చాలాచోట్ల డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపైకి వచ్చాయి. కొన్నిచోట్ల వాహనాలు నీటిలో చిక్కుకున్నాయి. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా కూడా నిలిచిపోయింది. వర్షంతో నెలకొన్న పరిస్థితులపై మానిటరింగ్ టీమ్‌లు అప్రమత్తమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితిని సమీక్షించి, పలు ప్రాంతాల్లో సిబ్బందిని మోహరించినట్లు అధికారులు తెలిపారు. కొన్ని చోట్ల వర్షపు నీరు ఇళ్లలోకి చేరిందని స్థానికులు వాపోతున్నారు. వర్షానికి ప్రధాన రహదారులన్నీ జామ్ అయ్యాయి.

పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సిగ్నల్స్ పనిచేయకపోవడం వల్ల వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో వర్షం మోత అదనపు భారంగా మారింది. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం, రాబోయే 24 గంటల్లో కూడా హైదరాబాద్‌లో వర్షాలు కొనసాగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించింది. భారీ వర్షం నేపథ్యంలో పౌరులు అవసరం అయితే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచిస్తున్నారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసితులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో 100 లేదా 040-%29555500 నంబర్లకు సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.




## సీన్ రీ కన్‌స్ట్రక్షన్..

**తెలంగాణ కేసరి ప్రతినిధి- హైదరాబాద్**

హెచ్‌సీఏ స్కామ్ కేసులో సీఐడీ విచారణ కొనసాగుతోంది. ఈరోజు (శుక్రవారం) ఉప్పల్ స్టేడియంలో సీఐడీ సోదాలు నిర్వహిస్తోంది. హెచ్‌సీఏ అక్రమాల కేసులో నిందితుల సీన్ రీ కన్‌స్ట్రక్షన్ జరుగుతోంది. సీన్ రీ కన్‌స్ట్రక్షన్ కోసం ఏ1 నిందితుడు జగన్ మోహన్ రావును ఉప్పల్ స్టేడియంకు తీసుకెళ్లారు సీఐడీ అధికారులు. ఉప్పల్ స్టేడియంలోని హెచ్‌సీఏ కార్యాలయంలో సీఐడీ సోదాలు నిర్వహిస్తోంది. ఆపై ఉప్పల్ స్టేడియం నుంచి శ్రీ చక్ర క్లబ్‌కు నిందితులను తరలించనున్నారు. హెచ్‌సీఏ అధ్యక్షులు జగన్‌మోహన్ రావుతో పాటు ట్రెజరర్ శ్రీనివాస్ రావు, సీఈవో సునీల్ కాంటే, శ్రీ చక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత, క్లబ్ జనరల్ సెక్రెటరీ రాజేంద్ర యాదవ్‌లతో సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేయనున్నారు. హెచ్‌సీఏ అక్రమాలపై నిందితులను సీఐడీ రెండో రోజు విచారిస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ కార్యాలయం నుంచి నేరుగా ఉప్పల్ స్టేడియంకు నిందితులను తీసుకెళ్లారు. అక్కడే ఏ1 నిందితుడితో సీన్ కన్‌స్ట్రక్షన్ చేస్తున్నారు సీఐడీ అధికారులు. హెచ్‌సీఏ కేంద్రంగా నడిచిన అక్రమాలన్నింటిపై సుదీర్ఘంగా సీఐడీ దర్యాప్తు కొనసాగిస్తోంది. సీఐడీ విచారణలో ఫోర్జరీ డాక్యుమెంట్లతో ఎన్నిక, ఐపీఎల్ టికెట్ల వివాదం, బీసీసీఐ నుంచి వచ్చిన నిధుల గోల్‌మాల్‌పై దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో ఐదుగురిని అరెస్ట్ చేయగా.. జగన్ మోహన్ రావు కీలకమైన వ్యక్తి. హెచ్‌సీఏ స్కామ్‌లో జగన్ మోహన్ రావు పాత్ర కీలకమని సీఐడీ గుర్తించింది. దాదాపు రెండు సంవత్సరాల వ్యవధిలోనే బీసీసీఐ నుంచి రూ. 170 కోట్లు నిధులు వచ్చాయి. ఈ నిధులకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్రమాలు జరిగాయని సీఐడీ గుర్తించింది.

### ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తోందని

## బాధపడుతున్న ప్రజలు



**ఖమ్మం - నేటి కేసరి ప్రతినిధి**

కేసీఆర్ హయాంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అబద్ధపు హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. రైతులకు బోగస్ మాటలు చెప్పి మోసం చేశారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేశారన్నారు. రూ.4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి వయోవృద్ధులను, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో మోసం

2లో

## కాచిగూడ టూ జోధ్‌పూర్ డైరెక్ట్ రైలు..!

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

జోధ్‌పూర్ మధ్య రోజు వారీ డైరెక్ట్ రైలును ప్రవేశపెట్టాలని కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి కిష్గన్ రెడ్డి చేసిన అభ్యర్థనకు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. ఇది జూలై 19న సాయంత్రం 5:30 గంటలకు కాచిగూడ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభం కానుంది. అశ్విని వైష్ణవ్‌కు రాసిన లేఖలో హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో నివసిస్తున్న ఉత్తర భారతీయ సమాజాల గణనీయమైన జనాభాకు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్‌లోని ప్రజా సంక్షేమ సంస్థలు హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య రోజువారీ రైలు సేవను ప్రవేశపెట్టాలని కోరారు. చాలా కాలంగా ఉన్న ఈ డిమాండ్ వేలాది మందికి – ముఖ్యంగా సీనియర్ సిటిజన్లు, విద్యార్థులు, వ్యాపార ప్రయాణికులు,

2లో



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలి

## – :జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**నేటి కేసరి జగిత్యాల జులై 18**

:ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరతగతిన నిర్మాణాలు చేపట్టేలా వారిని అన్ని విధాలుగా ప్రోత్సహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ అధికారులకు ఆదేశించారు.ఇండ్లు మంజూరైన వారందరు వెంటనే నిర్మాణాలు పనులు లను ప్రారంభించేలా అధికారులు చూడాలి ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభించిన వారు నిర్దేశిత గడువులోపు, నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులను పూర్తి చేసుకునేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను సూచించారు.జగిత్యాల కథలాపూర్ మండలం తండ్రియాల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద లబ్ధిదారులు చేపట్టిన ఇండ్లనిర్మాణాలను కలెక్టర్ శుక్రవారం క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలించారు. గ్రామంలో ఎన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు సత్వరమే ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. వివిధ కారణాల వల్ల ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించలేకపోయిన లబ్దిదారులను కలిసి, వారికి ఇండ్లనిర్మాణం కోసం ప్రభుత్వం అందించే ఆర్థిక తోడ్పాటు గురించి వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. నిర్దేశిత గడువు లోపు నిర్మాణాలు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని, నిబంధనలకు అనుగుణంగా ఇండ్ల.నిర్మాణాలు జరిగేలా అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని అధికారులకు సూచించారు.ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులను జిల్లా కలెక్టర్ పలుకరించి, ఇంటి నిర్మాణానికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. నిర్మాణాలను పనులను వేగంగా పూర్తి చేసుకోవాలని, వివిధ దశలను అనుసరిస్తూ వెంటదివెంట డబ్బులను ఖాతాలో జమ చేయిస్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో కోరుట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి జి వాకర్ రెడ్డి, హౌసింగ్ పిడి ప్రసాద్., కథలాపూర్ ఎమ్మార్వో ఎంపీడీవో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ చుట్టూ ఔటర్ రింగ్ రైలు..

మొదటిపేజి తరువాయి

జరగనుంది. ఇది రవాణాలో సరికొత్త దిశగా తీసుకెళ్లే ప్రణాళికగా మారనుంది.రైల్వే స్టేషన్ల సంఖ్య 26 నుంచి 34 వరకు..ఈ రింగ్ రైలు మార్గంలో కనీసం 26 నుంచి గరిష్ఠంగా 34 స్టేషన్లు ఏర్పడే అవకాశం ఉంది. కొత్తగా రైల్వే స్టేషన్లు నిర్మించడం వల్ల స్థానిక రవాణా మెరుగవుతుంది. జిల్లాల మధ్య రైలు ప్రయాణాలు వేగవంతమవుతాయి.

ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుదలతో ప్రయోజనాలు...ఈ ప్రాజెక్టు అమలుతో హైదరాబాద్ నగరానికి వచ్చిన రైళ్లను ఔటర్ రింగ్ రైలులో మళ్లించవచ్చు. దీనివల్ల నగరంలోని ప్రధాన స్టేషన్లపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గిపోతుంది. ఇది ఔటర్ రింగ్ రోడ్ తరహాలో నగరానికి బయటే రాకపోకలు నడిపించే అవకాశాన్ని కల్పిస్తుంది.

తరువాతి దశలో నిర్మాణానికి అడుగులు..ఫైనల్ లొకేషన్ సర్వే పూర్తి కావడంతో తదుపరి దశలో ఎలైన్‌మెంట్‌ను ఖరారు చేసి నిర్మాణానికి అనుమతులు పొందే ప్రక్రియ ప్రారంభం కానుంది. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర రైల్వే శాఖ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తోంది.

# పేదల ఇళ్లు కూల్చడం లేదు..

మొదటిపేజి తరువాయి

హైడ్రా సాధించినవి ఇవే..హైడ్రా ఏర్పాటు అయి నేటికి ఏడాది పూర్తి అయింది. 2024 జులై 19వ తేదీన హైడ్రాను రేవంత్‌రెడ్డి సర్కార్ ఏర్పాటు చేసింది. జీహెచ్‌ఎంసీతో పాటు %బా==% లోపలి వరకు 2050 కిలోమీటర్ల మేర హైడ్రా పరిధిలో ఉంది. చెరువులు, నాలాలు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, ఫుట్ పాత్‌లు, రహదారుల అక్రమణల భరతం హైడ్రా పడుతోంది. ఏడాది కాలంలో 600 చోట్ల ఆక్రమణలను తొలగించి 500 ఎకరాల భూమిని హైడ్రా కాపాడింది. ఏడాది కాలంలో కబ్జాల చెర నుంచి దాదాపు 500 ఎకరాలకు విముక్తి కల్పించింది. 360 ప్రాంతాల్లో చెరువుల ఆక్రమణలు తొలగించి 133 ఎకరాలు భూమిని కాపాడింది హైడ్రా. ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కబ్జాల చెర నుంచి హైడ్రా విముక్తి కల్పించింది. 86 చోట్ల ఆక్రమణలను తొలగించి 123 ఎకరాలను కాపాడింది. 20 చోట్ల నాలాల ఆక్రమణలను తొలగించడంతో 8 ఎకరాల స్థలాలకి మోక్షం లభించింది. 74 చోట్ల రహదారి ఆక్రమణలను తొలగించి.... దాదాపు 220 ఎకరాల మేర రహదారి ఆక్రమణలను కాపాడింది. చెరువుల ఆక్రమణలు తొలగించిన చోట చెరువులకు పూర్వవైభవం తెస్తోంది. మొదటి విడతలో ఆరు చెరువులను సుందరీకరణ చేస్తోంది. అంబర్‌పేట బతుకమ్మ కుంట, కూకట్‌పల్లి నల్ల చెరువు, మాదాపూర్ సున్నం చెరువు, తమ్మిడి కుంట చెరువు, ఉప్పల్ పెద్ద చెరువు, పాతబస్తీలోని బమ్రుక్ నుద్దౌలా చెరువులను హైడ్రా సుందరీకరణ చేస్తోంది. వచ్చే బతుకమ్మ పండుగకు అంబర్‌పేట బతుకమ్మ కుంటను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.

## కాచిగూడ టూ జోధ్‌పూర్ డైరెక్ట్ రైలు..! కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చొరవతో రేపటి నుంచే షురూ..

మొదటిపేజి తరువాయి

కార్మికులు, యాత్రికులు డైరెక్ట్ కనెక్షన్ లేకపోవడం వల్ల గణనీయమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారికి చాలా ముఖ్యమైనది అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి స్పందిస్తూ.. గత రెండు దశాబ్దాలుగా హైదరాబాద్ రాజధాని నగరం నుండి ఆర్థిక, పారిశ్రామిక, సమాచార సాంకేతిక కేంద్రంగా అభివృద్ధి చెందిందని అన్నారు. పెద్ద మెట్రోపాలిటన్ ప్రాంతం, దాని విశ్వనగర స్వభావం భారతదేశం అంతటా ప్రజలు దీనిని తమ కర్మ భూమిగా మార్చుకునేలా చేశాయి. హైదరాబాద్, జోధ్‌పూర్ మధ్య కొత్త డైరెక్ట్ రైలును ఆమోదించినందుకు గౌరవనీయులైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జీకి హైదరాబాద్ ప్రజల తరపున నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ఈ సేవ వేలాది మందికి, ముఖ్యంగా హైదరాబాద్‌లోని పెద్ద రాజస్థానీ సంతతి జనాభాకు ప్రయోజనం చేకూరుస్తుంది, ప్రాంతీయ కనెక్టివిటీని పెంచుతుందని కిషన్ పేర్కొన్నారు.

## ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తోందని బాధపడుతున్న ప్రజలు: కేటీఆర్

మొదటిపేజి తరువాయి

చేశారని మండిపడ్డారు. ఖమ్మం పర్యటనలో భాగంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ నివాసంలో బీఆర్‌ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటేసిన పాపానికి కాంగ్రెస్ కాటేస్తున్నదని ప్రజలు బాధపడుతున్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలి. ప్రభుత్వంపై ప్రజలకు కోపం తీవ్ర స్థాయిలో ఉంది. కాంగ్రెస్ చేసిన మోసాన్ని ప్రజలకు వివరించాలి. రేవంత్ రెడ్డి భరతం పట్టే బాధ్యత సమష్టిగా తీసుకుందాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ తరఫున సహకారం ఉంటుంది. ఇప్పటికిప్పుడు ఎన్నికలువస్తే ఏం జరుగుతుందో రేవంత్, బీజేపీకి తెలుసన్నారు. కేసీఆర్ 100 సీట్లతో ఏకపక్షంగా అధికారంలోకి వస్తారని అందరికీ తెలుసని చెప్పారు. కాంగ్రెస్ లాంటి దుర్మార్గులు ఉంటారని అంబేద్కర్ ఊహించలేదన్నారు. ఖమ్మం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా అభివృద్ధి మాత్రం సున్నా. ముగ్గురు మంత్రులు ముగ్గురు మొనగాళ్లలా తిరుగుతున్నారని విమర్శించారు. ఓ మంత్రి బాంబులు.. బాంబులు అంటూ తిరుగుతున్నారని, చివరికి పొంగులేటి కాస్తా బాంబులేటిగా అయ్యారని చెప్పారు. ఖమ్మం జిల్లాలో పార్టీకి అద్భుతమైన అవకాశం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు, బానోత్ చంద్రవతి పాల్గొన్నారు. అనంతరం ఇటీవల మృతిచెందిన మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు.

# మైసమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట నేటి కేసరి 18**

చిన్నకోడూరు మండలం కేంద్రం లోని కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి హరీష్ రావు.

# మల్లాపూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన కోరుట్ల శాసనసభ్యులు



**నేటి కేసరి జగిత్యాల జులై 18 :**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండల కేంద్రంలోని కేఎంఆర్ గార్డెన్స్ లో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చొరవతో మంజూరైన మల్లాపూర్ మండల కేంద్రనికి చెందిన 225 మంది లబ్ధిదారులకు ఇళ్ల ప్రొసీడింగ్స్ ని శుక్రవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

# మెట్టిపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల జులై 18:**

జగిత్యాల జిల్లా మెట్ పల్లి లోని ఎంపీడీఓ కార్యాలయంలో కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చొరవతో మంజూరైన మెట్ పల్లి మండల కేంద్రనికి చెందిన 76 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ ని శుక్రవారం రోజున కోరుట్ల శాసనసభ్యులు డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

# రేగాను పరామర్శించిన రాకేష్ రెడ్డి, శంకర్ నాయక్



**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి. జూలై. 18:**

కరకగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం, సమత్ బట్టుపల్లి గ్రామంలో ఇటీవల మాతృవియోగం చెందిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మరియు పినపాక మాజీ శాసనసభ్యులు రేగా. కాంతారావు ను పరామర్శించి, వారి మాతృమూర్తికి చిత్రపటానికి నివాళులు అర్పించిన నాయకులుమహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి భద్రాచలం నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానే రామకృష్ణ వాజేడు మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి గంప రాంబాబు గూడవర్తి నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజమౌళి పార్థివ దేహానికి నివాళి

## -మానవ హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు.



**నేటికేసరి :పినపాక నియోజకవర్గ ప్రతినిధి. జూలై. 18 :**

మణుగూరు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణ కేంద్రంలో న్యూస్ ప్రభంజనం రిపోర్టర్ ప్రేమ్, వెలుగు నిఘా రిపోర్టర్ శ్రీను గార్ల తండ్రి దొనికెన రాజమౌళి గారు అకాలమరణం చెందడం పట్ల మానవ హక్కుల పరిరక్షణ సమితి తీవ్ర విచారం వ్యక్తం చేసింది.ఈ విషాద సమయంలో కుటుంబాన్ని పరామర్శించేందుకు మానవ హక్కుల పరిరక్షణ రాష్ట్ర నేతలు మణుగూరు కు చేరుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మందడి సంజీవరావు, రాష్ట్ర కార్యదర్శి ఎడెల్లి భవాని శంకర్ లు రాజమౌళి గారి పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "వారి కుటుంబానికి మానసిక ధైర్యం అవసరమయ్యే ఈ తరుణంలో మేము అండగా ఉంటాం. మానవ హక్కుల పరిరక్షణ సమితి తరపున అవసరమైన సహాయాన్ని అందిస్తాం" అని తెలిపారు.

# " పోతారెడ్డిపేట అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించండి"

**-:నాలుగు అంగన్వాడీ భవనాలకు గాను పక్కా భవనం మాత్రం ఒకటే ఉంది.**

**-:మిగతా మూడింటిలో 2 అద్దె భవనాల్లో మరొకటి నిర్మాణ దశలో ఉంది.**

**-:పక్కా భవనాలు లేక అద్దె ఇండ్లలో అంగన్వాడీల నిర్వహణ.**

**-:అద్దె ఇండ్లలో ఉండటం వల్ల అరకొర సౌకర్యాలతో పిల్లలకు తీవ్ర అవస్థలు.**



**నేటి కేసరి,అక్బర్ పేట భూంపల్లి,18-07-25.**

అంగన్వాడీలు అంటే ఒకప్పటి బాలబడులే ప్రస్తుతం అంగన్వాడీలుగా చలామణి అవుతున్నాయి కాగా అంగన్వాడీలకు సంబంధించి ఇప్పటికీ పక్కా భవనాలు లేకపోవడంతో అంగన్వాడీలకు వచ్చే చిన్నపిల్లలు అలాగే టీచర్లు అద్దె ఇండ్లలో అంగన్వాడీలను నడపడం వల్ల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు.సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండలం పోతారెడ్డిపేట గ్రామంలో మొత్తం నాలుగు అంగన్వాడి కేంద్రాలు ఉండగా అందులో ఒక అంగన్వాడీ కేంద్రం మాత్రమే పక్కా భవనం కలిగి ఉంది. మిగిలిన మూడు అంగన్వాడి కేంద్రాలలో రెండు అద్దె ఇండ్లలో కొనసాగుతుండగా మిగతా ఒకటి నిర్మాణ దశలో ఉన్నది.అద్దె ఇండ్లలో అరకొర సౌకర్యాలతో అంగన్వాడీ కేంద్రాలను నడపడం అంగన్వాడీ టీచర్లకు ఆయాలకు సవాలుగా మారింది.అసలే వర్షాకాలం కావడంతో గ్రామంలో పెంకుటిల్లలో ఉండే అంగన్వాడీ కేంద్రాల పరిస్థితి దయనీయం.అలాగే అంగన్వాడీ కేంద్రాల వద్ద గ్రామ అధికారులు పట్టించుకుని పరిసరాల పరిశుభ్రతతో పాటు,మంచినీటి వసతిని కల్పించడం ముఖ్య బాధ్యత.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నపిల్లల ఆరోగ్యం దృష్ట్యా అలాగే వారికి ఆటవిడుపు ఆటలు ఆడుకునేందుకు తగినన్ని సౌకర్యాలతో మిగిలిన అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలను నిర్మించాలని ఆయా అంగన్వాడీలకు వెళ్లే చిన్నపిల్లల బాలబాలికల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు నాయకులు యువజన సంఘాలు ప్రభుత్వాన్ని ప్రభుత్వ పెద్దలను కోరుతున్నారు.

# ఎమ్మెల్యే గారు అభివృద్ధి అంటే ఇదేనా..?

**తూతూ మంత్రంగా కాలువల పూడికతీత పనులు.**
**బిల్లులు,కమీషన్ల పై ఆరాటం.. పనులలో ఆలసత్వం.**
**తిరుమలేశుని మాయాజాలం**
**లక్షల రూపాయల ప్రజాధనం వృధా**
**వరదలు వర్షాలు వస్తే అంతే.**
**మూడునల్లా ముచ్చటగానే పనులు**
**ప్రజా ప్రతినిధులకు ప్రచార ఆర్భా టం తప్ప ప్రజల బాధలు పట్టవు.**
**పట్టణ ప్రజలకు మళ్ళీ ఇబ్బంది లేనా.**
**సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నె.రవి.**

**నేటికేసరి: పినపాక నియోజకవర్గ ప్రతినిధి. జూలై. 18.**

మణుగూరు, : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మున్సిపాలిటీ, సింగారం గ్రామ పంచాయతీ పరిధిలోని కోట్ల రూపాయల ప్రజాధనంతో చేప ట్టిన కట్టు వాగు,మేట్ట వాగు, కొడి పుంజుల వాగు పూడిక తీత పనులలో అనేక అక్రమాలు నెల కొన్నాయని, దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలని, సా మాజిక కార్యకర్త, న్యాయవాది కన్నె రవి కోరారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడా రు. గత వర్షాకాలం వరదలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం మండలంలోని ,కట్టు వాగు,మేట్ట వాగు, కొడిపుజ్జుల వాగు పూడిక తీత పనుల కోసం సింగరేణి సి ఎస్ ఆర్ నిధులనుండి రూ. 83 లక్ష ల ను కేటాయించగా పనులను దక్కించుకున్న కాంట్రాక్టర్ తూ తూ మంత్రంగా పనులను చక్క బెడుతూ కేవలం బిల్లులు,కమీ షన్ల పై ఆరాటం చూపు తున్నార ని, పనులలో మాత్రం నాణ్యత పారద ర్శకం లేదన్నారు.ఇందు కు ఉదాహరణ అధికార పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు వాగులపై చేపట్టిన పనులను పరిశీలిస్తే అర్థమవుతుందన్నా రు. గత 2022 నుంచి 2025 వరకు కట్టు వాగు మేట్ట వాగు కొడి పుంజ్జుల వాగు పూడిక పనుల కోసం ప్రభుత్వం నిధు లను కేటాయించిన కేవలం కాం ట్రాక్టర్లు జేబు నింపు కోవడానికి ఆ నిధులు పనికొస్తు న్నాయన్నారు. ప్రజలకు మాత్రం వర దల నుండి కష్టాలు తప్పడం లేదన్నా రు. గత మూడు సంవత్సరాల నుండి సింగరేణి సి ఎస్ ఆర్ నిధుల నుండి ఒక కొటి ఆరు లక్షల ఆరవై తొమ్మిది వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు కేటాయించగా,ఆ పనులన్నీ ఎమ్మెల్యే బినామీ కాంట్రాక్టర్లు దక్కించుకొని నాసిర కంగా పను లను చేసి బిల్లులు పొందారని ఆరోపించారు. ఆ నిధు లతో వా గులపై శాశ్వత రేవిటింగ్ పనుల ను చేపట్టవచునన్నారు.వాగుల పై ప్రతి సంవత్సరం పూడికతీత పనులు కాంట్రాక్టర్లకు ఆదాయ వ నరులు గా మారాయన్నారు. వాగులపై అభివృద్ధి పనుల కోసం ఈ సంవ త్సరం కూడా హడా వుడిగా ఎమ్మెల్యే శంకుస్థాపన చేయటంతో కాంటాక్ట్ పనులు దక్కించుకున్న బినామీ కాంట్రా క్టర్ అవినీతితో చేసిన పనులు మూడు నల్లా ముచ్చటగా మారా యన్నారు. ఎక్కడ చూసినా చెత్త చెదారంతో కాలవలు దర్శన మిస్తు న్నాయని, ఎమ్మెల్యే గారు ఇదేనా మీరు చేసే కోట్ల రూపాయల అభివృద్ధి అని, ప్రశ్నించారు. కళ్ళతో ఎవరు చూసినా కాంట్రా క్టర్ చేసిన పనుల అభివృద్ధి ఏమిటో కనిపిస్తుందని తెలిపా రు. వాగుల పనుల అక్రమాలను, బహిరంగంగా ప్రజల ముందు నిరూపించేందుకు తాను సిద్ధమ ని,లేదా అభివృద్ధి పనులు సక్ర మం గా జరిగాయని తెలిపేందు కు, ఎమ్మె ల్యే గాని, ఆయన అ నుచరులు గాని ముందుకు వస్తే బహిరంగ చర్చకు సిద్ధమని,సవాలు విసి రారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, ప్రత్యేక దృష్టి సారిం చి, వాగు పనులలో అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్ నుండి ప్రజాధనాన్ని రకవరీ చేసి, ఆ కాంట్రాక్టర్ కాంట్రాక్టర్ బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. లేనిచో తెలంగా ణ హైకోర్టులో ప్రజావాజ్యం దాఖలు చేస్తామని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రజా ఆమోదం లేకుండా స్థానిక ఎమ్మెల్యే మణు గూరు పంచాయ తీని మున్సిపా లిటీగా మార్చినేడు మున్సిపాలిటిని తిరిగి గ్రామ పంచాయతీగా మార్చాలి అనడంలో ఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు. కేవలం తన అనుచరుల కాంట్రాక్ట్ పనుల కోసమేనా అని ధ్వజమెత్తారు. 2005లో ఏర్పడిన మున్సిపాలి టీలో ప్రజలు అభివృద్ధి చెంద లేదని, కేవలం మాజీ ఎమ్మెల్యే, ఆయన బినామీ కాంట్రాక్టర్, ప్రస్తుత ఎమ్మె ల్యే ఆయన బినా మీ కాంట్రాక్టర్లే అభివృద్ధి చెందారే తప్ప ప్రజల అభివృద్ధి ఎక్కడ వేసిన గోంగాలి అక్కడే అన్న చం దంగా మారింద న్నారు. మున్సి పా లిటీ పరిధిలో వాగులపై పూ డికతీత పనులపై కమిషనరే అసహనం వ్యక్తం చేశారని, పను లు పారదర్శకంగా జరిపించాలంటూ ఇరిగేషన్ శాఖ ఈఈకి లేఖ రాశారని, చేప్పారు.కమిషన్ల కోసం పనిచేసే బినామీ లను పక్కనపెట్టి, ప్రజా ప్రయోజనం కోసం కట్టు వాగు,మేట్ట వాగు, కొడిపుజ్జుల వాగు పూడిక తీత పనులను చేపట్టే విధంగా ఎమ్మెల్యే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.





## గుంతలు పడ్డ రోడ్డు పట్టించుకోని అధికారులు

**అక్కన్నపేట మండల బిజేపి గిరిజన మోర్చా అధ్యక్షుడు రైనా నాయక్**

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూలై 18**



అక్కన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ వద్ద మెయిన్ రోడ్డు గుంతల మాయమైంది ఈ రోడ్డు గుండానే నిత్యం ప్రయాణికులు జనగాం హైదరాబాద్ వెళ్తూ ఉంటారు అని ఇదే రోడ్డు వెంబడి అధికారులు కూడా ప్రయాణిస్తూ ఉంటారు కాని అధికారులకు ఈ గుంతలు కనపడడం లేదా గుంతల మాయమైన రోడ్డును పట్టించుకునే వారు కరువయ్యారు అని రైనా నాయక్ తెలిపారు.

## ఆధునిక యుగం జర్నలిజంలో చరిత్రాత్మకమైన మార్పులు వస్తున్నాయి

**– మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి**

**సిద్దిపేట నేటి కేసరి 18**



శుక్రవారం నాడు సిద్దిపేట లోని విపంచి కళా వేదిక లో పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల



సేకరణ సులభం అవుతుంది తెలిపారు,పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని,తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు.త్వరలోనే మీడియాఅకాడమీ ఆధ్వర్యంలో ఏఐ అనే అంశంపై సెమినార్ వర్క్ షాప్ ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.సిద్దిపేట శాసనసభ్యులు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ, రాజకీయ రంగంలోనైనా, మీడియా రంగంలో అయినా, ఇతర ఏ రంగంలోని వారు అయినా ప్రతినిత్యం సామాజిక మార్పులకు, అవసరాలకు అనుగుణంగా మనల్ని మనం తీర్చిదిద్దుకోవాలని అన్నారు.జర్నలిస్టులు క్షేత్రస్థాయిలో పర్యటించి అనేక వార్తలను సేకరించి, అధికారులతో ధృవీకరించుకొని, క్రోడీకరించి వార్తలను విడుదల చేస్తారన్నారు.ఆయా వార్తలు ప్రజల్ని ప్రభావితం చేస్తాయన్నారు.జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మనన్నలను పొందేలా జర్నలిస్టులు ప్రతి విషయాన్ని విపులీకరించి సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్,డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నందున దానిని నిర్మూలించడానికి పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల కాలంలో మైక్రో ఫైనాన్స్ ఆగడాలు ఎక్కువ వారి వేధింపులను తట్టుకోలేక బాధితులు అనేక అవస్థలు అవమానాలు చివరికి ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయి అన్నారు.ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సమాచార హక్కు చట్టం 2005 అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్, ఆర్టిఐ మాజీ కమిషనర్ దిలీప్ రెడ్డి, వార్త కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశా ఎడిటర్మా ర్కండేయ,భాషా తప్పుఒప్పులు,దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్.వి రామారావు బోధించారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు దేశపతి శ్రీనివాస్, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర రావు,తదితరులు పాల్గొన్నారు.

## పర్శురాములు ను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట నేటి కేసరి 18**

చిన్న కోడూరు మండలం ఇబ్రహీంనగర్ గ్రామానికి చెందిన పార్టీ సోషల్ మీడియా వారియర్ పర్శురాములు తండ్రి ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాగ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

## విష్ణుమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట నేటి కేసరి 18**



చిన్న కోడూరు మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త మహదేవోజు విష్ణుమూర్తి ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కుటుంబానికి అన్నివిధాలుగా అండగా ఉంటానని భరోసానిచ్చారు.

## నామ్ కే వస్తుగా మార్నింగ్ వాక్‌తో ప్రజా సమస్యలు పరిష్కారం కావు..

**బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి**

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూలై 18**



మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పట్టణం లోని అన్ని వార్డు లో తిరుగుతే పట్టణం లోనీ ప్రజలు ఎన్ని సమస్య లతో ఇబ్బందులు పడుతున్నారో తెలుస్తుంది అని తెలుపుతున్నాం ఏదో కొంత సమయం దొరికింది అని నామ్ కే వస్తుగా పట్టణం లోని మెయిన్ రోడ్ ల లో మార్కింగ్ వాక్ చేస్తే ప్రజా సమస్యలు పూర్తి గా తెలుసుకోలేరు అని తెలుపుతున్నాం పట్టణం లోని అభివృద్ధి పనుల కోసం వేసిన శంకుస్థాపన పనులు కొన్ని వార్డుల్లో ఇంకా పనులు ప్రారంభం కాలేదు మరికొన్ని వార్డులో వేసిన సి సి రోడ్డు ల్లు నాణ్యత లేకుండా ఉన్నాయి అదేవిధంగా డ్రైనేజ్ లు సరిగా లేకుండా ఉన్నాయి కోట్ల రూపాయలతో నిర్మించిన రైతు బజార్ ప్రారంభించిన అది ప్రజలకు అందు బాటు లోకి రాకుండా ఉంది మరికొన్ని కొన్ని వార్డు లో రోడ్లు బాగుగా లేని పరిస్థితి ఉంది వేసిన రోడ్లు చెడిపోయి ప్రజలు తిరుగడానికి ఇబ్బంధులు పడుతున్నారు మరియు వార్డుల లో అనేక మంది పేద ప్రజలకు సొంత ఇల్లు లేని పరిస్థితి ఉంది పట్టణం లోని ప్రజలకు సమస్య లు పరిష్కారం కోసం అన్ని వార్డుల్లో పర్యటి%శ్% చాలని కోరుతున్నాం.

## ఇష్టనుసారంగా పదవులు ప్రకటిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

**నూతనంగా నియమించిన చిన్నకోడూరు ఎస్ సి సెల్ మండల కన్వీనర్ పదవి చెల్లదు**
**ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడినీ కలిసిన చిన్నకోడూరు మండల నాయకులు**



**సిద్దిపేట నేటి కేసరి 18**

చిన్నకోడూరు మండలంలోని కొంతమంది నాయకులు వారికి ఇష్టం వచ్చినట్టు పదవులు ప్రకటించుకుంటున్నారు అని చిన్నకోడూరు మండల సీనియర్ నాయకులు వాపోయారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పార్టీ లో కొంతమంది వ్యక్తులు పార్టీ పేరు చెప్పుకుంటూ పార్టీ కి పనిచేయకుండా వారి పైరోకులు చేసుకుంటు అధిష్టానం ఎలాంటి పదవులు ఇవ్వకున్నా వారికీ వారే పదవులు వచ్చినట్టు ప్రకటించుకుంటూ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నరన్నారు.అంతేకాకుండా శుక్రవారం రోజు ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పదవి వచ్చినట్టు కొంతమంది ప్రకటించుకున్నారని ఇట్టి విషయంపై చిన్నకోడూరు మండలానికి సంబంధించిన సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ కుమార్ ను కలిసి జరిగిన విషయం తెలియజేయగా తాను నూతనంగా ఎవరికి ఎస్సి సెల్ మండల కన్వీనర్ పదవి ఇవ్వలేదని అలా ఎవరైనా ఇష్టానుసారంగా ప్రకటించుకుంటే వారిపై పార్టీపరమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, నాయకులు గొట్టి పర్తి చందు తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న కార్యక్రమానికి మున్సిపల్ సిబ్బంది శ్రీకారం..!

**హెలికాప్టర్ ఆకారంలో పొడి చెత్తను సేకరించే వాహనం తయారు.**
**ప్లాస్టిక్ పై జరిగే అనర్థాల గురించి ప్రజలకు అవగాహన కల్పించిన మంత్రి పొన్నం**

**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూలై 18**



హుస్నాబాద్ మున్సిపల్ సిబ్బంది ప్లాస్టిక్ బాటిల్లతో హెలికాప్టర్ ఆకారంలో పొడి చెత్తను సేకరించడానికి వాహనాన్ని తయారుచేసి వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.హుస్నాబాద్ పట్టణ ప్రజలకు సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై అవగాహన కోసం డ్రై హెలి అనే వాహనాన్ని తయారు చేయడం జరిగిందని. డ్రై హెలి అనగా హెలికాప్టర్ ఆకారంలో ఉండి పొడి చెత్తను సేకరించే వాహనం.ఈ డ్రై హెలి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణా మరియు బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ప్రారంభించారు. దీనిని రోడ్డు పైన ఉన్న అవసరం లేని తోపుడు బండిని తీసుకొచ్చి దానికి మన డి ఆర్ సి సి నుండి గ్రీన్ కలర్ ప్లాస్టిక్ బాటిల్స్ 732 ను సేకరించి హెలికాప్టర్ ఆకారంలో తయారు చేయడం జరిగిందని.దీనికి ఇంట్లో వాడకం లేని సీలింగ్ ఫ్యాన్,పనికి రాని కూలర్ ఫ్యాన్ ను అమర్చడం జరిగింది.దీనిని ప్రతి వార్డ్ లో ఇంటింటికి తిరిగి వారి ఇంట్లో ఉన్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను తీసుకొని జ్యూట్ బ్యాగు లు ఇస్తూ ప్లాస్టిక్ వల్ల జరిగే అనర్థాలపై మంత్రి పొన్నం అవగాహన చేయడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మల్లికార్జున్ , హుస్నాబాద్ ఏసిపి సదానందం , ప్రజా ప్రతినిధులు,మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, మెప్మా రిసోర్స్ పర్సన్స్ మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకమైన మంత్రి



**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూలై 18**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలతో మమేకమై మార్నింగ్ వాక్ లో పాల్గొన్నారు. ప్రజాసమస్యలు అడిగి తెలుసుకుని పలు సమస్యలపై అధికారులతో చర్చించి పరిష్కరించాలన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్లాస్టిక్ వాడటం వల్ల ఎదురయ్యే సమస్యల పై అవగాహన కల్పించారు. స్వచ్ఛ సర్వేక్షన్ లో 2004– 25 సర్వేలో జాతీయ స్థాయిలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి 139 వ ర్యాంకు రాష్ట్రస్థాయిలో 150 మున్సిపాలిటీలతో పోటీపడి 9వ ర్యాంకు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంకు సాధించడం పట్ల అధికారులకు సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి గ్రామగ్రామాన స్టీల్ బ్యాంకు పంపిణీ చేస్తున్నామని, పెళ్లిళ్లు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని, స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు. మున్సిపల్ కార్మికులకు కార్యాలయంలో టీ షర్టులు మిఠాయిలు పంపిణీ చేశారు. తదుపరి హుస్నాబాద్ సుందరీకరణలో భాగంగా పొట్లపల్లి వెళ్లేదారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. పట్టణంలో సీసీ రోడ్లు, నాలాల నిర్మాణాలు పూర్తికావచ్చాయని, జాతీయ రహదారి పెండింగ్ పనులు పూర్తవుతున్నాయని, వర్షాకాలంలో ఇళ్లలోకి నీళ్లు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రజాపాలన ప్రభుత్వంలో కొత్త రేషన్ కార్డులు వచ్చాయని, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మహిళా సంఘాలకు ఆర్టీసీ బస్సులు తదితర పథకాలు అమలు చేస్తున్నామని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సదుపాయాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని పేషెంట్స్ కోరగా 48 గంటల్లోనే ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి వెంట సిద్దిపేట జిల్లా గ్రంధాలయం చైర్మన్ లింగమూర్తి, సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోదీ 75 భగవత్ మాటలో మర్మమేమిటి

'మా కాంగ్రెస్‌లో ముఠా కుమ్ములాటలు బహిరంగంగా జరుగుతాయి. ఎటువంటి దాపరికం ఉండదు. భారతీయ జనతా పార్టీలో కలహాలు, కుమ్ములాటలు అన్నీ మూడోవాడి కంటికి కనిపించకుండా గుట్టుగా సంభవిస్తుంటాయి' అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఒకరు వాపోయారు. బహిరంగ ఆరోపణలు, ప్రత్యారోపణలతో స్వీయ లక్ష్యాలు సాధించుకోలేకపోగా ప్రత్యర్థి పార్టీలకు ప్రయోజనాలు చేకూర్చడమనే ప్రవృత్తి కాంగ్రెస్ నేతలలో మెండుగా కనిపిస్తోంది. కేరళలో శశిథరూర్, పీసీసీ నాయకుల మధ్య వాగ్వాదాలుబీ కర్ణాటకలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వర్గాల పరస్పర నిందలు అందుకు తాజా నిదర్శనాలు. కాంగ్రెస్‌కు విరుద్ధంగా బీజేపీ, సంఘ్ పరివార్‌లో అధికారానికి, ఆధిపత్యానికి అంతర్గత పోటీలు చాలా చాలా అరుదుగా మాత్రమే ప్రజల దృష్టికి వస్తాయి. కారణమేమిటి? చిన్నపాటి జగడం సైతం మీడియా దృష్టికి వెళ్లకుండా సంఘీయులు, బీజేపీ శ్రేణులు అత్యంత జాగ్రత్త వహించడమేనని చెప్పవచ్చు. ఉత్తరప్రదేశ్ పాలనా వ్యవహారాలలో పెత్తనానికై అమిత్ షా, యోగి ఆదిత్యనాథ్ మధ్య ఎడతెగని పోటీ, బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపికలో నెలల తరబడి జాప్యానికి ఆరెస్సెస్, బీజేపీ పెద్దల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడం పతాక శీర్షికలుగా కాదు కదా వార్తలుగా కూడా కనిపించడం అరుదే. అంతర్గతంగా జరుగుతోన్న వాదోపవాదాల గురించి ఏమి మాట్లాడితే ఏమి ముప్పు వాటిల్లుతుందో అన్న భయాందోళనలు సంఘ్, బీజేపీ శ్రేణులను కట్టడి చేయడం పరిపాటి.

ప్రజా జీవితంలో ఉన్నవారు 75 ఏళ్ల వయస్సు రాగానే బాధ్యతల నుంచి వైదొలగాలని, పదవీ విరమణ చేయాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సర్ సంఘ్‌చాలక్ మోహన్ భగవత్ సలహా ఇవ్వడం పలువురిని విస్మయపరిచింది, ఎంతో మందిని దిగ్భ్రాంతిపరిచింది, కొంత మందికి కించిత్ అసంతృప్తి కలిగించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ ఏడాది సెప్టెంబర్‌లో 75వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. అదే నెలలో మోహన్ భగవత్ సైతం 75వ పుట్టిన రోజు జరుపుకోనున్నారు. సంఘ్ అధినేత వ్యాఖ్యలకు ప్రతిపక్షాలు వెన్వెంటనే ఆనందోత్సాహాలతో ప్రతిస్పందించాయి. ప్రధానమంత్రి నరేంద్రమోదీ వారసుడు ఎవరో తక్షణమే నిర్ణయించేందుకు సంఘ్ నాయకత్వం ఆరాటపడుతోందని అనేందుకు భగవత్ వ్యాఖ్యలే తార్కాణమని విపక్షాలు గట్టిగా అభిప్రాయపడుతున్నాయి. 'మోదీ తరువాత, ఎవరు?' దశాబ్దాల క్రితం నాటి 'నెహ్రూ తరువాత, ఎవరు?' అన్న చర్చను జ్ఞాపకం చేస్తోంది. మోదీ తరువాత ఎవరు అన్నది చాలా ఆసక్తికరమైన విషయం, సందేహం లేదు. చర్చలు మొదలయ్యాయి, ముమ్మరమయ్యాయి. అయితే వాస్తవాన్ని పరిశీలిస్తే వాద్‌నగర్ నుంచి ప్రభవించిన వ్యక్తి చాలా మంది ఆశిస్తున్నట్టుగా చాలా తొందరగా ఆ ప్రతిష్ఠాత్మక పదవి నుంచి వెళ్లిపోతారా? పోరు, కచ్చితంగా. 2024 సార్వత్రిక ఎన్నికలపై నేను రాసిన పుస్తకంలో పేర్కొన్న ఒక ఆసక్తికరమైన ఉదంతాన్ని ఇక్కడ కూడా ప్రస్తావిస్తాను. ఆరు నూరైనా సరే అధికారంలో కొనసాగడమే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రగాఢంగా ఆకాంక్షిస్తారనేది ఆ ఉదంతం విశదం చేస్తుంది. నవ యువకుడిగా ఉన్నప్పుడు మోదీ అహ్మదాబాద్‌లో తన బాబాయి టీ స్టాల్‌లో కొంతకాలం పనిచేశారు. వాద్‌నగర్ నుంచి అహ్మదాబాద్‌కు రాష్ట్ర ప్రభుత్వ రవాణా సంస్థ బస్సులో వెళుతుండేవారు. అదే బస్సులో తిరిగి వాద్‌నగర్‌కు వెళ్లేవారు.. అహ్మదాబాద్ చేరగానే తిరిగి వెళ్లేందుకు సీటు రిజర్వేషన్‌కై తన బ్యాగ్‌ను బస్సులోనే వదిలివేసేవారట! ఈ కథ నుంచి తెలుసుకోవల్సిన విషయమేమిటి? మోదీ ఒకసారి ఒక కుర్చీలో కూర్చుంటే దాన్ని మరెవరూ ఆయన నుంచి లాక్కోలేరు! గుజరాత్ కాంగ్రెస్ నాయకుడు ఒకరు ఈ ఆసక్తికరమైన కథను నాకు చెప్పారు. నిజం కావచ్చు, కాకపోవచ్చు. అయితే దానిలో అంతర్లీనంగా ఉన్న సందేశమిది: అధికారం చెలాయించడం, పెత్తనం చేయడం మోదీ సహజ స్వభావం. తన భవిష్యత్తుపై తనకు పూర్తి నియంత్రణ లేకపోవడమనేది ఆయనకు సుతరామూ నచ్చని విషయం. అటువంటి నాయకులు పదవీ విరమణ చేయడం కాదు కదా అప్రధానంగా ఉండడానికి కూడా ఏ మాత్రం ఇష్టపడరు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నాయకులు ఏ విషయం పైన అయినా ఆచితూచి మాట్లాడుతారు. మరి మోహన్ భగవత్ హఠాత్తుగా పదవీ విరమణకు 75 సంవత్సరాల వయస్సు గురించి ఎందుకు ప్రస్తావించారు? సంఘ్‌లో ఒక వర్గంవారు బీజేపీలో తరం మార్పును కోరుకుంటున్నారని అధికార నడవాలలో గుసగుసలు గట్టిగా విన్పిస్తున్నాయి. బీజేపీ, ఆరెస్సెస్ నాయకత్వాల మధ్య గుంజాటన 2024 సార్వత్రిక ఎన్నికల సందర్భంలో బహిర్గతమయింది. ఆరెస్సెస్ మద్దతు తప్పనిసరిగా అవసరమైన నాటి కాలం నుంచి బీజేపీ ఇప్పుడు బాగా ఎదిగిందని, తన వ్యవహారాలను తానే బాగా చక్కదిద్దుకోగల శక్తి సామర్థ్యాలను సంపూర్ణంగా సంతరించుకున్నదని పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఒక జాతీయ దినపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్రకటించారు. నడ్డా వ్యాఖ్యలు సంఘ్ పరివార్ నాయకత్వ శ్రేణుల్లో ఆందోళనను రేకెత్తించాయి. మోదీ ఆరాధన కేంద్రంగా పెంపొందిన రాజకీయ పరిస్థితుల పట్ల ఆరెస్సెస్ నాయకత్వంలో నెలకొన్న అసంతృప్తి, చిరాకును ఆ ఆందోళన ప్రతిబింబించింది. పెచ్చరిల్లిపోతున్న మోదీ వ్యక్తిపూజ పట్ల మోహన్ భగవత్ తన ఆవేదనను గత సెప్టెంబర్‌లో వెలువరించిన ఒక ఉపన్యాసంలో ఇలా వ్యక్తం చేశారు: 'ప్రజాహిత కృషి ద్వారా ప్రతి ఒక్కరూ గౌరవాదరాలు పొందవచ్చు. అయితే మనం అటువంటి సమున్నత స్థితికి చేరామా లేదా అన్నది నిర్ణయించవలసింది ఇతరులే కాని మనకు మనమే కాదు. ఎవరైనా సరే తనకు తానుగా భగవంతుడనని ఎట్టి పరిస్థితులలోను ప్రకటించుకోకూడదు'. మోదీని ఉద్దేశించే భగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని నిశ్చితంగా చెప్పవచ్చు.

అయితే తమ రాజకీయ, భావజాల ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవాలంటే మోదీ నాయకత్వం తప్పనిసరి అన్న విషయం ఆరెస్సెస్‌కు బాగా తెలుసు. 2024 సార్వత్రిక ఎన్నికల అనంతరం సీఎస్‌డీఎస్ నిర్వహించిన ఒక సర్వేలో మోదీకి లభిస్తున్న ప్రజాదరణ బీజేపీకి ఉన్న ప్రజా మద్దతు కంటే అధికంగా ఉన్నదని వెల్లడయింది. ప్రతి నలుగురు ఓటర్లలో ఒకరు ప్రధానమంత్రి నాయకత్వం కారణంగానే తాము బీజేపీకి ఓటు వేశామని చెప్పారు. మోదీ నాయకత్వం లేకపోతే బీజేపీ దుర్బలమైపోవడం ఖాయమని ఆ సర్వే స్పష్టం చేసింది. బ్రాండ్ హిందుత్వకు రాజకీయ చిహ్నం మోదీ. హిందుత్వ శ్రేణులకు ఆయన సర్వసేనాధిపతి. ప్రజలను హిందుత్వ వైపు ఆకర్షించే ప్రధానశక్తి ఆయనే. ఒక విధంగా మనం 'మోదిత్వ' యుగంలో ఉన్నాం. వ్యక్తిపూజ మెల్లమెల్లగా మతపరమైన మెజారిటేరియనిజంగా పరిణమిస్తున్న శకమిది. విస్తృత వ్యాప్తి, పెరిగిన పలుకుబడితో సంఘ్ పరివార్‌లో సైతం ప్రభావ శక్తుల నాయకత్వ ధోరణులలో ఒక స్పష్టమైన మార్పు వచ్చింది. తన వంద సంవత్సరాల మనుగడలో ఆరెస్సెస్, సంఘ్ పరివార్ భావజాల గంగోత్రిగా ఉన్నది సంఘ్ మాటే తుది మాట. ఇది ఎవరూ కొట్టివేయలేని వాస్తవం. నరేంద్ర మోదీ జాతీయ స్థాయిలో రంగంలోకి వచ్చిన తరువాత, సంఘ్, బీజేపీల మధ్య సంబంధాలలో మార్పులు అనివార్యమయ్యాయి. అయితే బీజేపీ ఇప్పటికీ తనకు అవసరమైన మద్దతును అట్టడుగు స్థాయిలో సువ్యవస్థితంగా పాదుకుపోయిన సంఘ్ శాఖల నుంచే పొందుతున్నది. అయితే నాయకత్వ స్థాయిలో ఇప్పుడు బీజేపీకి ప్రధాన ఆలంబన ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే, సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ కాదు. భగవత్ సమానుల్లో ప్రథముడు మాత్రమే. వాజపేయి ప్రధానమంత్రిత్వ కాలం నాటికి మోదీ ప్రధానమంత్రిత్వ కాలం నాటికి మధ్య సంభవించిన మార్పు ఇది. నాడు ఇరవైకి పైగా పార్టీలు భాగస్వాములుగా ఉన్న కూటమికి నాయకత్వం వహిస్తున్న వాజపేయిని సంఘ్ ప్రతి రోజూ ఏదో ఒక అంశంపై విమర్శిస్తుండేది. మోదీ సైతం ఆరెస్సెస్ ప్రచారక్ స్థాయి నుంచి జాతీయస్థాయి రాజకీయవేత్తగా పరిణమించిన అనితరసాధ్యుడు అనేది ఎవరూ విస్మరించరు, విస్మరించలేరు. వాజపేయి హయాంలో ఆరెస్సెస్ సర్ సంఘ్ చాలక్‌గా ఉన్న కేఎస్ సుదర్శన్ బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శించేవారు. వాజపేయి పాలనా నిర్ణయాలు తీసుకొంటున్న తీరుతెన్నులను ఆయన ఆక్షేపించేవారు. వాజపేయిని బహిరంగంగానే విమర్శించేవారు. సుదర్శన్ వ్యవహరిస్తున్న తీరుకు వాజపేయి చిరాకుపడేవారు. సహనం కోల్పోయిన వాజపేయి ఒకసారి, 'నేను అలసిపోలేదు, పదవీ విరమణ చేయను' అని స్పష్టంగా ప్రకటించారు. వాజపేయి పట్ల సుదర్శన్ వ్యవహరించినట్లుగా మోదీని తాను నేరుగా ఎదుర్కోలేనన్న విషయం మోహన్ భగవత్‌కు బాగా తెలుసు. ప్రస్తుత సర్ సంఘ్ చాలక్ చేయగలిగిందల్లా ఒక లక్ష్మణ రేఖ గీయడమే. తద్వారా మోదీ%-%షా ద్వయం నిరంకుశాధికార నాయకత్వానికి పరిమితులు ఉన్నాయని స్పష్టం చేయడం మాత్రమే. 75 ఏళ్ల వయసు వచ్చినవారు పదవుల నుంచి నిష్క్రమించాలని ప్రకటించడం ఒక ప్రారంభ ఎత్తుగడ మాత్రమే. మొదటి ఎత్తుగడే ఆట కట్టిస్తుందా? అసాధ్యమన్న విషయం భగవత్‌కు తెలుసు. 75 ఏళ్ల వయసు పైబడిన ఎల్‌కే ఆడ్వాణీ, మురళీమనోహర్ జోషీ లాంటి పార్టీ అతిరథ మహారథులను రంగం నుంచి తొలగించేందుకు మోదీ%-%షా నాయక ద్వయం 2015లో 'మార్గదర్శక్ మండల్' అనే భావనను ప్రవేశపెట్టడం ద్వారా ఆ ఇరువురు సీనియర్ నాయకులను పూర్తిగా విశ్రాంత జీవితంలోకి పంపించారు. అది పదేళ్ల కిందటి మాట. అయితే ప్రస్తుత దశలో 'మార్గదర్శక్' లాంటి పాత్రకు పరిమితమయ్యేలా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని బలవంతం చేయలేమన్న యథార్థాన్ని ఆరెస్సెస్ గ్రహించింది. మోదీ అనంతర బీజేపీకి యువ నాయకత్వాన్ని సమకూర్చేందుకు మరింత సర్వ జనామోద మార్గాన్ని సృష్టించాలని సంఘ్ అభిలషిస్తోంది. 'కౌన్ బనేగా జీజేపీ ప్రెసిడెంట్' అన్న క్లిష్టమైన ప్రశ్న ఇప్పుడు అటు సంఘ్‌కు ఇటు బీజేపీకి చిరాకు కలిగిస్తోంది. ఈ ప్రశ్నకు లభించే సమాధానంద- ఆధిపత్యానికి చాలా గుట్టుగా జరుగుతున్న అంతర్గత పోరులో సానుకూలతలు ఎవరికి ఉన్నాయనేది స్పష్టం చేస్తుంది.

-ఎడిటర్

## కెసిఆర్ ప్రభుత్వంలో ప్రభుత్వ బడులను బలోపేతం చేసాం

### ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయి లో తీర్చిదిద్దినం -సిద్దిపేట లో పదిలో ఫస్ట్ గా నిలిపాము

### ఈ ప్రభుత్వం లో ఒక్క పాఠశాల కట్టలేదు -విద్యార్థుల ఫోన్ లతో కాదు చదువు లో, ఆటల్లో పోటీ పడాలి




**సిద్దిపేట నేటి కేసరి 18**

చిన్న కోదూరు మండల కేంద్రం లో జిల్లా పరిషత్ పాఠశాల లో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారితో కలసి కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థ ను పూర్తిగా పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వ్యవస్థకు ఒక్క రూపాయి కూడా ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో కంప్యూటర్ ల్యాబ్ ను ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ శర్మతో కలిసి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రారంభించారు.కేసీఆర్ ప్రభుత్వం హాయంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాత సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకం అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలం అయినట్లు ఆరోపించారు .సిద్దిపేట జిల్లా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 8 సంవత్సరాలు వరుసగా ఒకటి రెండు స్థానాల్లో ఉండేదని గుర్తు చేశారు. మాజీ మంత్రి హరీష్ రావుకు అంత ముందుకు విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. చిన్నకోదూర్ పదో తరగతి పరీక్ష సెంటర్ తీసుకొచ్చినట్లు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో పాఠశాల ఉన్నట్లు తెలిపారు.విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రుల కు గురువులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని తెలియజేశారు.విద్యార్థులు సోషల్ మీడియాకి వాట్సాప్ కు దూరంగా ఉండాలని అన్నారు.విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయించుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నంత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు.దాతల సహకారంతోటి దుస్తులను పంపిణీ చేశారు.పోయిన సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో సిద్దిపేట జిల్లా 24 ర్యాంకు రావడం బాధాకరమని తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ అధికారులు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## విలేకరుల పునశ్చరణ తరగతులో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు




**సిద్దిపేట నేటి కేసరి 18**

జిల్లా కేంద్రంలోని విపంచి కళ నిలయంలో తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పున శ్చరణ తరగతులు.ప్రెస్ అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి, మాజిమంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షుడు వీరహత్ అలీ. ఏం ఎల్ సి దేశపతి శ్రీనివాస్ ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతు జర్నలిస్ట్ లకు రాజకీయ నాయకులకు నేర్చుకోవడం అనేది ఎప్పుడూ ముఖ్యం జర్నలిజంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి.జర్నలిస్ట్ గా విషయ పరిజ్ఞానం పెంచుకోవాలి. నేటికి నేను ప్రతిదీ నేర్చుకునే అలవాటు ఉంది.నేర్చుకోవడం అనేది తప్పులను సరిదిద్దే అవకాశం ఉంటుంది.అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్న రాజకీయ నాయకులకి నేర్చుకోవడం అనేది చాలా ముఖ్యమైనది.సోషల్ మీడియా ప్రభావం వల్ల యువత పెడదారి పడుతూ ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ లను కంట్రోల్ చేసే విధంగా జర్నలిస్ట్ లు కృషి చేయాలి.ఇండ్ల మీద లోన్ తీసుకొని ఆర్థికంగా నష్టపో తున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగు తుంది.సామాజిక అంశాలపై జర్నలిస్ట్ లు పోకస్ చేయా లి.ప్రభుత్వం ను కదిలించే వార్తల పై జర్నలిస్ట్ లు దృష్టి సారించాలీ.జర్నలిస్ట్ లకు ఉచిత బస్ సౌకర్యం కల్పించే విధంగా అసెంబ్లీలో చర్చిస్తా.సిద్దిపేట జర్నలిస్ట్ లకు నా సొంత డబ్బులతో 10లక్షల రూపాయల భీమా సౌకర్యం ను కల్పిస్తా.



## వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**సిద్దిపేట నేటి కేసరి 18**

పోలీస్ స్టేషన్ ల చుట్టూ పరిసర ప్రాంతాలను, మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. మరియు పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.పోలీస్ స్టేషన్లో వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఇన్స్పెక్టర్ వాసుదేవరావుకు సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా గ్రామాలను పట్టణాల లో ఉన్న వార్డులను సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడాలని సూచించారు, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటు లో ఉండి వారి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలి.త్వరలో జరుగు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.ప్రజల రక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించి ప్రజల మన్ననలుపొందాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలి. ఆన్లైన్ గేమ్స్, ఆన్లైన్ బెట్టింగ్ వాటిపై నిఘా పెంచాలని తెలిపారు. ఇసుక,జూదం,పిడిఎస్ రైస్,అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు పోలీస్ స్టేషన్ రికార్డ్స్, సిడి ఫైల్స్, తనిఖీ చేశారు ప్రతి రికార్డ్ అప్డేట్ ఉండాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ రికార్డ్స్ సిసిటిఎన్ఎస్ డాటా అప్డేట్ ఉన్నందున అధికారులను సిబ్బందిని అభినందించారు. పోలీస్ సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకుని ఏవైనా సమస్యలు ఉంటేనే వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.పోలీస్ అధికారులు సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటు లో ఉండి నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.విపిఓ విలేజ్ పోలీస్ ఆఫీసర్ కేటాయించిన గ్రామాలకు కేటాయించిన వార్డులకు తరచుగా సందర్శిస్తూ ఇన్ఫర్మేషన్ వ్యవస్థను మెరుగుపరుచుకోవాలని సూచించారు.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించాలని అధికారులకు సిబ్బందికి సూచించారు. సిబ్బంది విధి నిర్వహణతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. సమయం దొరికినప్పుడల్లా వాకింగ్ రన్నింగ్ యోగా చేస్తూ ఉండాలని తెలిపారు.ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. డ్రగ్స్ దాని యొక్క ప్రభావం, సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు జాగ్రత్తలు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అవసరమైన ప్రదేశాలలో బ్లాక్ స్పాట్స్ వద్ద ఆర్ అండ్ బి అధికారుల సమన్వయంతో స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.మహిళా పోలీస్ స్టేషన్కు వచ్చే మహిళల పట్ల సహనుభూతితో వ్యవహరించి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు,, భార్య భర్తలకు వారి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు జాగ్రత్తగా పాటించాలని తెలిపారు. కౌన్సిలింగ్ వచ్చే భార్యాభర్తలకు మూడుసార్లు కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.కలిసి కాపురాలు చేసే విధంగా కౌన్సిలింగ్ ఉండాలన్నారు వారి కాపురాలు నిలబెట్టే విధంగా వారి సాధక బాధకాలు తెలుసుకొని కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్, వాసుదేవరావు, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఎస్ఐలు చంద్రయ్య, నాగరాణి, నవత, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. సీసీ నితిన్ రెడ్డి, రాష్ట్ర పోలీసు సంఘం ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి. మరియు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ కళాశాలల సమస్యలు పరిష్కరించాలి

**-ప్రభుత్వ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి.**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, వరక అజిత్**

**నీతి కేసరి పినపాక నియోజకవర్గ ప్రతినిధి. జూలై. 18:**

అశ్వా పురం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వాపురం మండలం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక అశ్వా పురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ.జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలపై దృష్టి సారించాలని ' కళాశాలలో సరైన ప్రయోగశాలలు కెలపోవడం వాళ్ళ విద్యార్థులు ప్రయోగాలకు దూరమై వాళ్ల మేధస్సును కోల్పోతున్నారు అని అందువల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు వెనుకంజలో ఉంటున్నారని విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్య వాళ్ళ విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలకు వచ్చాయని ' సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మరయని విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదవక పోవడం అడ్మిషన్లు కరువు అవడం, వీటికి ప్రధాన కారణం అని అజిత్ అన్నారు ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉన్నత అధికారి డి ఏ ఈ ఓ : హెచ్ వెంకటేశ్వర్లు' స్పందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మెరుగైన విద్యను విద్యార్థులకు అందేలా చూడాలని ప్రభుత్వ కళాశాలల సమస్యలు పరిష్కరించాలని లేనియెడల అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో... ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు,ఈనపల్లి సిద్దార్థ, పరిదల నిఖిల్, మమతా సమతా గీతా కళ్యాణి అఖిల్ శ్యామ్ వంశీ పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లాలో ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్




**నేటి కేసరి జగిత్యాల జూలై 18**

: జగిత్యాల జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలి జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు.జగిత్యాల జిల్లాలోని ప్రతి ఒక్కరు ఆధార్ కార్డు కలిగి ఉండాలని, ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశించారు. జగిత్యాల జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా జిల్లా స్థాయి అధికారులతో ఆధార్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులతో శుక్రవారం రోజున సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు జన్మించినప్పుడు



వెంటనే సంబంధిత అసుపత్రి వారి ద్వారా జనన ధృవీకరణ పత్రం తీసుకోవాలని.అనుప్పత్రులలో పిల్లలకు టీకాలు వేసే సందర్భంలో ఆధార్ ద్వారా ఎన్రోల్మెంట్ ను ప్రోత్సహించాలని తెలిపారు.అంగన్ వాడీ కేంద్రాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఆధార్ లేనట్లయితే నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.మీ-సేవ కేంద్రాలలో జనన ధృవీకరణ పత్రం ఆ సమయంలోనే ఆధార్ కార్డు నమోదు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వివిధ శాఖల ద్వారా 65 ఆధార్ కిట్లు అందుబాటులో ఉన్నాయని, ఆధార్ బయోమెట్రిక్ అప్డేట్ నెల వయస్సు కంటే ఎక్కువగా ఉన్న పిల్లలలు 52 వేలు,. 15 సం?లు పైబడి 81 వేలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ (ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు కొరకు దరఖాస్తు. చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా మారాలని, డూప్లికేట్ క్రింద తిరస్కరించబడిన వాటిని యు.ఐ.డి.ఎ.ఐ.కు సిఫారసు చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో మెగా శిబిరాలు నిర్వహించి జిల్లా అధికార యంత్రాంగం సమన్వయంతో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.జనన ధృవీకరణ పత్రాల జారీలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆధార్ కార్డులో జనన తేదీ మార్పులోన ధృవీకరణ పత్రానికి ప్రాధాన్యత ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఆధార్ కార్డు సంబంధిత గ్రీవెన్స్ పై ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డివిజనల్ అధికారులు, డి ఆర్ డి ఓ రఘువరన్, అధికారి నరేష్,, జిల్లాలీడ్ బ్యాంకు మేనేజర్ డి డబ్ల్యు నరేష్ వివిధ శాఖల జిల్లా సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే



**నేటి కేసరి జగిత్యాల ( వీర్ల కిషన్ రావు ) జూలై 18:**

జగిత్యాల జిల్లా కోరుట్ల లోని కావేరి గార్డెన్స్ లో ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ చొరవతో మంజూరైన కోరుట్ల మండల కేంద్రనికి చెందిన 108 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్ పత్రాలను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు.

# ప్రతి నిరుపేద సొంత ఇంటి కల సాకారం చేస్తాం..

### కాంగ్రెస్ పార్టీ చేతల ప్రభుత్వం..మాటల ప్రభుత్వం కాదు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేసిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.



**నేటి కేసరి జగిత్యాల జులై 18:**

జగిత్యాల పట్టణంలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులకు స్థానిక దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి శుక్రవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలును పంపిణీ చేశారు. మాజీ మంత్రి వర్యులు తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడాతుఇల్లు లేని నిరుపేదల సొంత ఇంటి కల సాకారం చేయాలనే సంకల్పంతో ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించామని,లబ్ధదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టామని తెలిపారు.అర్హత ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కానీ వారూ ఆందోళన చెందవద్దని, భవిష్యత్ లో తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఒక్కో నియోజక వర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిందని సూచించారు.ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు మంజూరు చేసేలా రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు రూపొందించి, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తోందని అన్నారు.ఎటువంటి రాజకీయ జోక్యం లేకుండా అర్హతకు అనుగుణంగా ఇల్లు పారదర్శకంగా మంజూరు చేశామన్నారు.ఇళ్ల మంజూరు ప్రతిపాదన ఎవరు చేసిన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు.గత ప్రభుత్వం కేవలం మాటలతో కాలం వెలిబుచ్చిందని ఎద్దేవా చేశారు.పారదర్శకంగా, అర్హతకు అనుగుణంగా నిజమైన లబ్ధిదారులు లబ్ది పొందేలా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు మార్గదర్శకాలు రూపొందించారు అన్నారు.దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ఏ కార్యక్రమం చేపట్టిన అర్హత ప్రాతిపదికన అమలు చేశారన్నారు.సీఎం రేవంత్ రెడ్డి పాలన లో కూడా అన్ని సంక్షేమ పథకాలను అర్హతకు అనుగుణంగా సంపూర్ణంగా అమలు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని తెలిపారు.సంక్షేమ పథకాలకు ఆధారమైన రేషన్ కార్డుఅర్హత ప్రతిపాదికన రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజకు అందజేస్తున్నాం అన్నారు.సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు కొలతబద్ధ.విద్యా, ఇందిరమ్మ ఇళ్లు, పెన్షన్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, సేవలు పొందేలా రేషన్ కార్డు అందిస్తున్నాం అన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు అందజేస్తున్నాం తెలిపారు.గతంలో పంపిణీ చేసిన బియ్యం లబ్ధిదారులు వినియోగించుకోలేక పోయారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేదల కడుపు నింపాలనే సంకల్పం తో సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు.సన్న బియ్యం పంపిణీ చేస్తారని ఎవరు ఊహించలేదు.దేశంలోనే సన్న బియ్యం పంపిణీ చేస్తున్న రాష్ట్రం తెలంగాణ మొదటిది అన్నారు.జగిత్యాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేసినం అన్నారు.జగిత్యాల విద్యా హబ్ గా మారిందని సూచించారు.వ్యవసాయ కళాశాల ఇంజనీరింగ్ కళాశాల,ఐటీఐ అడ్వాన్స్ టెక్నాలజీ గా అప్గ్రేడ్ చేయడంతో పాటు నాక్ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేసుకున్నాం అన్నారు.ప్రపంచ స్థాయి నాణ్యత తో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నాం అన్నారు.ప్రతి జిల్లా లో వైద్య కళాశాల ఏర్పాటు తో వైద్య సేవలు విస్తృతమయ్యాయి అన్నారు.ఏ సంక్షేమ కార్యక్రమం అయినా జగిత్యాల నాంది పలుకుతుందన్నారు.2008-09 లో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగాఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేందుకు స్థలం సేకరించి నాలుగు వేల మందికి 100 గజాల స్థలం అందజేసినం. అన్నారు.రాష్ట్రంలో నాలుగు వేల మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసిన ఘనత జగిత్యాల కు మాత్రమే దక్కిందన్నారు.

వారసత్వంగా హక్కు కల్పించేలా సొంత స్థలం అందజేసినం.సొంత ఇల్లు పూర్తి చేసి ఉంటే నాలుగు వేల మందికి సొంత ఇల్లు దక్కేవి అన్నారు.నాలుగు వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేస్తే కాంగ్రెస్ పార్టీ కి పేరు వస్తుందని గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూం తెర పైకి తీసుకు వచ్చిందన్నారు.పదేళ్లు గడిసినా మౌలిక వసతులు మాత్రం శూన్యం.గత బీ ఆర్ ఎస్ నాయకులు రెండు ఏళ్ల కింద ఎన్నికల ముందు డబుల్ బెడ్రూమ్ ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. మౌలిక వసతులు కల్పించలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బాధ్యతగా భావించి నూకపల్లి డబుల్ బెడ్ రూం ఇళ్లల్లో మౌలిక వసతుల కల్పన కోసం నిధులు మంజూరు చేసిందన్నారు.పాఠశాలలు, ప్రార్థన మందిరాలు ఏర్పాటు చేస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు..చేతల ప్రభుత్వం అని స్పష్టం చేశారు. నాలుగు వేల మంది నిరుపేదల ఇల్లు పూర్తికాకపోవడం గత పాలకుల వైఫల్యం కాదా అని ప్రశ్నించారు.అర్హత ప్రాతిపదికన ఇళ్ల పట్టాలు మంజూరుచేసి, కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతగా భావిస్తోంది.కాంగ్రెస్ పార్టీ పారదర్శకతకు నిదర్శనం.ఇందిరమ్మ నిరుపేదలకు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల కు 4 శాతం కల్పించింది. ఉమ్మడి రాష్ట్రంలో బలహీన వర్గాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ ఉంటే తెలంగాణ ఏర్పడిన తర్వాత బీ ఆర్ ఎస్ 23 శాతానికి కుదించారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కుల గణన చేపట్టి,డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేసి 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చేసిందన్నారు.42 శాతం రిజర్వేషన్ అమలుకు 9 వ షెడ్యూల్ లో చేర్చాలి బాధ్యత కేంద్రం పై ఉన్నప్పటికీ చొరవ చూపడం లేదు.స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అమలు చేసేందుకు గత్యంతరం లేక ఆర్డినేస్ జారి చేయాల్సి వచ్చింది.స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం.గత దశాబ్ధా కాలంగా బీ ఆర్ ఎస్ అరాచకాలకు ఎదురుగా పోరాటం చేసిన,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గుర్తింపు ఇస్తుందన్నారు.మున్సిపల్ ఛైర్పర్సన్ ఎందుకు రాజీనామా చేశారో తెలియదు కానీ గత పాలకులు బలహీన వర్గాల ప్రజలకు కేటాయించిన సీట్ పునరుద్ధరించలేదు అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ సైనికుడిగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చట్టంలో మార్పులు చేయించి, బలహీన వర్గాలకు కేటాయించిన సీటు భర్తీ చేయించిన అని గుర్తు చేశారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో అధికారుల పాత్ర కీలకమైంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు చొరవ తీసుకోవాలి.ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేసేలా ప్రభుత్వం కృషి చేస్తుంది అని మాజీ మంత్రివర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ... బూత్ కమిటీల వెరిఫికేషన్ ప్రక్రియ...

**బూత్ కమిటీల వెరిఫికేషన్ ప్రత్యేక ఇన్చార్జి బన్న ప్రభాకర్**



**ఖానాపురం, నేటి కేసరి, జూలై 18:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ మండల పరిధిలోని బూత్ కమిటీల వెరిఫికేషన్ ప్రత్యేక ఇంచార్జి బన్న ప్రభాకర్ మండల పరిధిలోని 30 బూత్ కమిటీలను పరిశీలించడం జరిగింది. పరిశీలనలో బాగంగా బూత్ అధ్యక్షులను ఫోన్ ద్వార సంప్రదించి రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఏ విధంగా ముందుకు పోవాలి అనే దానిమీద దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాధారపు అశోక్ , జిల్లా కౌన్సిల్ మెంబర్ జల్లి మధు, ప్రధాన కార్యదర్శులు కాలకోటి సహదేవ్ అనుబతుల విజయ్ ఉపాధ్యక్షులు మండవ నరేష్ సీనియర్ నాయకులు శ్యామ మల్లా రెడ్డి కోరిటాల శ్రీనివాస్ బెల్లం రాజేందర్, షేక్ ఖలీల్ - సుల్తానా బేగం, బానోతు అనిల్ నాయక్ లవన్ నాయక్పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ... వ్యక్తి మృతి...

**మృతదేహానికి నివాళులర్పించిన ఖానాపురం బీఆర్ఎస్ నాయకులు**

**ఖానాపురం, నేటి కేసరి, జూలై 18:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల పరిధిలో ఐన పల్లి గ్రామంలో తీజ్ ఉత్సవాలు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే క్రమంలో జరిగిన యాక్సిడెంట్లో మరణించిన ఐనపల్లి కి చెందిన వాంకుడోత్ వీరు మృతదేహానికి నివాళులర్పించిన ఒడిసి ఎమ్మెస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్,ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, ఏఎంసి చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, బుధరావుపేట్ మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్,మాజీ ఎంపీటీసీ మౌలానా, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ యాకుబ్ పాషా,రాము,తదితరులు పాల్గొనడం జరిగింది



## 25వ వర్ధంతి సందర్భంగా... కాటా చెన్నయ్య కి నివాళి...

### నివాళులర్పించిన సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు.

**నర్సంపేట , నేటి కేసరి నియోజకవర్గ ప్రతినిధి: జూలై 18**



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం పెద్దమనిషిగా, సామాజిక సేవా మార్గంలో నిస్వార్థంగా కృషి చేసిన, ఆదర్శ వ్యక్తిత్వంతో ఎంతోమందికి మార్గదర్శిగా నిలిచిన కాటా చెన్నయ్య 25 వర్ధంతి సందర్భంగా ఆయన చిరస్మరణీయ సేవలను, సద్గుణాలను తలుచుకుంటూ వారి కుమారుడు కాట కుమారస్వామి ప్రస్తుతం వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడిగా సేవలందిస్తుండటం, తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు న్యాయం అందించే మార్గంలో నిబద్ధత చూపడమే తండ్రి పేరు ప్రతిష్టను తెలియజేస్తోంది.ఈరోజుతో వారి 25వ వర్ధంతి.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని...వారి పవిత్ర ఆత్మ శాంతిని పొందాలని, ఆయన ఆశయాలు నూతన తరం వరకు కొనసాగాలని,వారి కుటుంబానికి ధైర్యం, శక్తి చేకూరాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్షం చేస్తున్న అధికారుల పై చర్యలు తీసుకోవాలి

**సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్లిగండ్ల వెంకటేష్ .**

**నర్సంపేట, నేటి కేసరి నియోజకవర్గ ప్రతినిధి: జూలై 18**



వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం

సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యములో సమాచార హక్కు భవన్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సమాచార ప్రధాన కమిషనర్ జి.చంద్రశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారీగా యువకులకు సమాచార హక్కు చట్టం గురించి అవగాహన సదస్సులు నిర్వహించి చైతన్యం చేయాలని ,సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలి అని కలిసి మాట్లాడడం జరిగింది.ఈ సమావేశంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు మనోహర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం...దళితులకు అన్యాయం చేస్తుంది...

**నర్సంపేట, నేటి కేసరి నియోజకవర్గ ప్రతినిధి: జూలై 18**



దళిత మేదశక్తి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల పవన్ ఆధ్వర్యంలో నల్లబెల్లి మండల అధ్యక్షుడు అడ్డ సతీష్ అధ్యక్షతన నల్లబెల్లి గ్రామపంచాయతీ ఆవరణలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో దళిత మేదశక్తి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బొట్ల పవన్ గారు పాల్గొని మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్నికల మేనిఫెస్టో దళితులకు ఇచ్చిన హామీలు అంబేద్కర్ అభయస్తం కింద 12 లక్షలు ఇస్తానని ఇంతవరకు ఇవ్వలేదు ఏ ఒక్క దళిత కుటుంబానికి కూడా ఇవ్వలేదు దీనితోపాటు బెస్ట్ అవైలబుల్ స్కూల్లో మూడు సంవత్సరాల నుంచి ఇంతవరకు ప్రైవేట్ స్కూళ్లకు అమౌంట్ ఇవ్వలేదు ఎస్సీ గురుకులల్లో చదువుకుంటున్న పిల్లలకు ఇంతవరకు కాస్మోటిక్ అంమౌంట్ గాని ఫ్రూట్స్ గాని ఎలాంటి బిల్లులు కూడా ఎలాంటి ఐటమ్స్ కూడా వారికి అందడం లేదు. అంతేకాకుండా గురుకులాలలో ఆత్మహత్యలు చాలా జరుగుతున్నాయి వాటిపైన విచారణ జరిపి వాటికీ కారణమైన వారిని కూడా కఠినంగా శిక్షించాలి, దళితులను ఓటు బ్యాంకు కోసమే వాడుకోవడం జరుగుతుంది మా యొక్క డిమాండ్స్ మా యొక్క దళిత మేధాశక్తి ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెంబర్తి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్, రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షులు అడ్డ రాజు, రాష్ట్ర కోశాధికారి సంపత్, సహాయ కార్యదర్శి నత్తి శ్యామ్, రాష్ట్ర నాయకులు కనుకం నవీన్, మాట్ల మహేష్, నత్తి చిరంజీవి, కొయ్యడ కుమారస్వామి, బోట్ల దయాకర్, గంగారపు వినయ్ మండల నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 38వ వార్డు ప్రధాన రహదారిని పరిశీలించిన మాజీ మంత్రి టి జీవన్ రెడ్డి




**నేటి కేసరి జగిత్యాల ప్రతినిధి జులై 18:**

జగిత్యాల పట్టణంలోని 38 వ వార్డు పార్క్ కాంప్లెక్స్ నుండి కొత్త బస్టాండ్ వెళ్లే ప్రధాన రహదారి సమస్యను స్థానికులు మాజీ మంత్రి జీవన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన జీవన్ రెడ్డి వెంటనే రహదారిని అధికారులతో కలిసి శుక్రవారం రోజున పరిశీలించారు. రహదారికి కావలిసిన తగు నిధులు సమకూర్చే విదంగా చొరవచేపట్టి రహదారి సమస్య పరిష్కరింపబడే విదంగా కృషి చేస్తానని మాజీ మంత్రి జీవన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## తాగుబోతులకు అడ్డాగా మారిన ...బోజేరువు ప్రాథమిక పాఠశాల...

**నర్సంపేట, నేటి కేసరి, నియోజకవర్గ ప్రతినిధి: జూలై 18**



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని బోజేరువు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల గత కొన్ని నెలలుగా తాగుబోతుల అడ్డాగా మారింది. రాత్రి వేళల్లో పాఠశాల భవనంలోకి చొరబడి తలుపులు, కిటికీలు పగలగొట్టడం, మద్యం సేవించి అక్కడే కక్కడం, మలవిసర్జన చేయడం వంటి అనాచారాలు జరగడం పరిపాటి అయిపోయింది.ఈ సమస్యను పరిష్కరించేందుకు గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు పలు మార్లు ప్రయత్నించినప్పటికీ ఫలితం కనిపించలేదు. గతంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినా, “వీరు మనవాళ్లే కదా” అంటూ అధికారుల నిర్లక్ష్యంతో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో దుండగులు మరింత దుస్సాహసాలకు పాల్పడుతున్నారుఇప్పటికైనా బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. బడి అనేది దేవాలయం వలె భావించి రక్షించాలని వారు విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ వ్యక్తుల వివరాలు స్థానిక బెల్ట్ షాపుల వద్ద ఉండే అవకాశం ఉందని, ఆ దిశగా విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు సూచిస్తున్నారు.పిల్లల భవిష్యత్కు హాని కలిగించే ఈ పరిస్థితిని అధికారులు తక్షణం సీరియస్గా తీసుకుని, పాఠశాల భద్రత కోసం గస్తీ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# మార్కుక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

**సిద్దిపేట నేటి కేసరి 18**

శుక్రవారం మార్కుక్ మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోడుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు.మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స్ ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలువాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు.వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.10 వ తరగతి లోని వెళ్ళి తెలుగులో పోతన పద్యం అడిగారు. పద్యం చదవడమే కాకుండా బావం కూడా అర్థం చేసుకోవాలని మాతృ భాషలో ఎన్నో ధర్మ సూక్తులు ఉంటాయనీ వాటి ద్వారా మన జీవితం లో ఎన్నో నేర్చుకోవచ్చు. అందుకే తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం అర్థం నేర్చుకోవాలని నిత్య జీవితం లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి ఎంత, సాధారణంగా ఎలాంటి కేస్ లు వస్తాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వివిధ అంటూ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడికల్ పరికరాలు అన్ని పిఎచ్సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మార్కుక్ మండల సమీకృత ఆఫీస్ కాంప్లెక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి లోపల మొత్తం శుభ్రం చెయ్యాలనీ మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# మంత్రులు వస్తారంటేనే రోడ్డుకు మరమ్మతులు?

**మంత్రి పర్యటనలో కదిలిన ఆర్ అండ్ బి అధికారులు.**

**ప్రజల ప్రాణాలు అంటే లెక్క లేదా అని ప్రశ్నిస్తున్న మండల ప్రజలు.**

**మంత్రి పర్యటనతో ఆగ మేఘాలతో మరమ్మత్తు పనులు.**

**అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు.**

**నేటికేసరి పిన్నపాక నియోజకవర్గ ప్రతినిధి. జూలై.18**

బూర్గంపాడు: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం,బంజరు నుండి బూర్గంపాడు మీదుగా సారపాక వరకు ఉన్నటువంటి ప్రధాన ఆర్ అండ్ బి రహదారిపై గుంతలపడి ప్రమాదాలకు నిలయంగా మారిన పట్టించుకోని అధికారులు మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ఉందని తెలియగానే గుంటలలో మిక్సింగ్ కంకర్ తో మరమ్మతులు చేపట్టటం విడ్డూరంగా ఉంది. ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న స్పందించిన అధికారులు మంత్రి పర్యటన అనగానే ఆర్ అండ్ బి అధికారులు రోడ్లపై వాలి మరమ్మత్తులు చేయటం పట్ల ఆ శాఖ పనితీరు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిర్లక్ష్యంగా ఎవరిస్తున్న అధికారులపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎలాంటి



# మనుబోతుల గడ్డ గ్రామంలో... కరెంట్ షాక్‌తో ఎద్దు మృతి...

**ఖానాపురం, నేటి కేసరి, జూలై 18:**

వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంఖానాపురం మండల పరిధిలో మనుబోతుల గడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ గ్రామపార్టీ ఉపాధ్యక్షుడు మంచే బాలరాజు అనే రైతు యొక్క ఎద్దు కు ఎర్త్ వైర్ తో కరెంట్ షాక్ తగిలి చనిపోయినది .ఆ ఎద్దు చనిపోవడం వల్ల రైతుకు దాదాపుగా రూ 50000 నష్టం జరిగిందని రైతు బాధతో చెబుతున్నాడు. ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ వల్ల గతంలో కూడా ఇలాంటివి జరిగినవి అని గ్రామ ప్రజలు చెబుతున్నారు మరియు గతంలో ఈ యొక్క ట్రాన్స్ఫార్మర్ను ఊరు చివరకు మార్చాలని రైతులందరూ అధికారులకు దరఖాస్తు చేసుకున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదు అని గ్రామ ప్రజలు అంటున్నారు. కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్ను ఊరు చివరకు మార్చాలని కోరుతున్నారు. నష్టపోయిన రైతుకు ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.



# గుడి ప్రాంగణంలో భూమి విక్రయానికి హౌసింగ్ బోర్డ్ యత్నం

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న భక్తులు..హౌసింగ్ బోర్డ్ కు వ్యతిరేకంగా నినాదాలు**



**కూకట్‌పల్లి నేటి కేసరి, జూలై 18:**

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు కాలనీ మూడవ రోడ్డులోని బాలాజీ నగర్ డివిజన్‌లో ఉన్న వరసిద్ధి వినాయక ఆలయం ప్రాంగణంలోని ఖాళీ భూమిని అమ్మకానికి పెట్టేందుకు హౌసింగ్ బోర్డ్ అధికారులు తీసుకుంటున్న చర్యలు స్థానిక భక్తుల ఆగ్రహానికి దారితీశాయి.ఆలయ ప్రాంగణంలో ఉన్న ఖాళీ స్థలాన్ని ప్రహరి గోడ కట్టి ప్రత్యేక స్థలంగా విడదీసే ప్రయత్నంలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ఈ చర్యను గమనించిన భక్తులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు హుటాహుటిన అక్కడకు చేరుకొని అధికారులను అడ్డుకున్నారు. 'దేవాలయానికి చెందిన స్థలాన్ని ఏ హక్కుతో అమ్ముతారు? అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు.మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఆలయానికి చెందిన స్థలాన్ని ప్రహరీ నిర్మించి విక్రయించాలనుకునే ఏ ప్రయత్నమైనా సహించబోమని స్పష్టం చేశారు. ఆలయ భూమిపై ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని, భక్తుల భావాలను గౌరవించాలని హౌసింగ్ బోర్డ్‌ను కోరుతున్నారు.స్థానికంగా ఉద్రిక్తత నెలకొనగా పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని నియంత్రించారు. ఈ వివాదంపై ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# తాండ్రియాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ పనులను పరిశీలించిన

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.**



**నేటి కేసరి జగిత్యాల జులై 18:**

జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం తాండ్రియాల గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులను నేషనల్ హెల్త్ మిషన్, ఎన్ హెచ్ ఎం నిధులతో 20 లక్షల నాణ్యత ఏమైనా పరిమాణాలతో పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. తాండ్రి యాల గ్రామంలోని పల్లె ప్రకృతి వనం పరిశీలించి వనంలో పిచ్చి మొక్కలు ముండ్ల పొదలు, ఉన్నట్లయితే వెంటనే తొలగించాలి పండ్ల మొక్కలను ఇంకా పెంచాలని అధికారులకు ఆదే శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్. కోరుట్ల డివిజనల్ అధికారి జీవాకర్ రెడ్డి ,ఈపిఆర్ఓ లక్ష్మణరావు, కథలాపూర్ తహసిల్దార్ ఎంపీడీవో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రేగాను పరామర్శించిన కేటీఆర్.

**-మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరక గూడెం మండలం, సమత్ బట్టుపల్లి గ్రామంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, పినపాక మాజీ శాసనసభ్యులు రేగా. కాంతారావు మాతృమూర్తి రేగా. నరసమ్మ మృతికి నివాళులు అర్పించడానికి భారత రాష్ట్ర సమితి కార్య నిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఈరోజు కరకగూడెంలోని వారి స్వగ్రామం సమత్ బట్టుపల్లి చేరుకొని వారి తల్లిగారైన రేగా.నరసమ్మ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేగా. కాంతారావును పరామర్శించి ఇలాంటి విషాదకర సమయాలలో గుండె ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో... బిఆర్ఎస్ పార్టీ మాజీ శాసనసభ్యులు, శంకర్ నాయక్, హరిప్రియ నాయక్, మెచ్చ నాగేశ్వరావు, వనమా వెంకటేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వృద్ధి రాజు రవిచంద్ర,రాష్ట్ర నాయకులు, రాకేష్ రెడ్డి, దిండిగాల రాజేందర్, జిల్లాలోని ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, వార్డ్ మెంబర్లు, అనుబంధ సంఘ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# 30 వ సారి రక్తదానం చేసి మరోసారి ప్రాణ దాత అయిన గందె.రాజు

**రక్తదానంపై అపోహలు వద్దు అవగాహన ముఖ్యం**

**రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి ప్రాణం అంతా రక్తంలోనే ఉంది.**

**సిద్దిపేట నేటి కేసరి 18**

సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం కమ్మర్పల్లి కి చెందిన ఇస్కిల. ఐలయ్య కు పాము కుట్టగా వెంటనే సిద్దిపేట గవర్నమెంట్ హాస్పిటల్ కు తీసుకువచ్చి ట్రీట్మెంట్ మొదలుపెట్టారు.కాగా భాధితునికి రక్తం అవసరం ఉందని వైద్యులు తెలుపగా ఈ విషయాన్ని సిద్దిపేట పట్టణానికి చెందిన గందె.రాజుకు రేగుల దేవయ్య చెప్పగానే వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి రాజు అనే వ్యక్తి వెంటనే స్పందించి రక్తం ఇవ్వడం జరిగింది కాగా ఈరోజు ఇచ్చిన దానితో 30వసారి రక్తం ఇవ్వడం జరిగిందని గందె రాజు తెలిపాడు ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారు ఎవరికైనా రక్తం ఏ ం అవసరం ఉంటే 9949035892 నెంబర్ కి కాల్ చేస్తే వెంటనే స్పందిస్తామని సిద్దిపేటకు చెందిన గందె.రాజు తెలిపాడు.



# మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు



**సిద్దిపేట నేటి కేసరి 18**

సిద్దిపేట పట్టణం 1 వ వార్డ్ లింగారెడ్డి పల్లి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు పోతుల మహేష్ తండ్రి అనారోగ్యం తో మృతి చెందగా,ఆయన మృత దేహానికి పూల మాల వేసి నివాళ్లు అర్పించి,మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి బియ్యం అందజేసిన మీసం నాగరాజ్ యాదవ్



**సిద్దిపేట నేటి కేసరి 18**

చిన్నకోదూరు మండల పరిధిలోని కస్తూరిపల్లి గ్రామానికి చెందిన బండి సత్తయ్య అనారోగ్యం తో మృతిచెందిన విషయం గ్రామా కాంగ్రెస్ నాయకులూ దేవరాయ శేఖర్ ,తేలు రాజు ద్వారా తెలుసుకొని మండల అధ్యక్షుడు బత్తిని గణేష్ గౌడ్ ఆధ్వర్యంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్ యాదవ్ మృతిని కుటుంబాన్ని ఓదార్చి ధైర్యం చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా ఆదుకుంటామని హామీ ఇచ్చి ,బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ డైరెక్టర్ మహేందర్ రెడ్డి ,పిషేర్మన్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్,మాంకాళి మల్లేశం, దేవరాయ శేఖర్,మందపల్లి సంపత్,తేలు రాజు, గుడికందుల శేఖర్,ఎర్ర రాజుతదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో 16 మందికి 34,000/- వేల రూపాయలు జరిమానా

**సిద్దిపేట నేటి కేసరి 18**

సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్,సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా,చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 16 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 16 మందికి ? 34,000/-వేల రూపాయల జరిమాన విధించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# మల్లాపూర్ లో వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన :కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్



**నేటి కేసరి జగిత్యాల జులై 18**

:మల్లాపూర్ మండల కేంద్రంలోని జూనియర్ కాలేజ్ మోడల్ స్కూల్ లో బీఆర్ఏస్ రాజ్యసభ ఎంపీ సురేష్ రెడ్డి నిధులు 4,00,000/- నాలుగు లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రెండు వాటర్ ప్లాంట్ లను శుక్రవారం రోజున కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ వసతి గృహంలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్యా ప్రయత్నం






**నేటి కేసరి ప్రతినిధి హుస్నాబాద్ జూలై 18**

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఇద్దరు విద్యార్థులు విచారణలో వివరాలు తెలియాల్సి ఉంది సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని బీసీ సంక్షేమ వసతి గృహమునకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య ప్రయత్నం చేశారు వివరాల్లోకి వెళితే కరీంనగర్ కు చెందిన ఇద్దరు విద్యార్థులు ఆనంద్ మనోజ్ ఇద్దరు విద్యార్థులు కరీంనగర్ ఇక్కడ బీసీ సంక్షేమ హాస్టల్లో ఉంటూ ప్రభుత్వ బాలుర పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నారు అయితే నిన్న రాత్రి హాస్టల్ నుండి బయటకు వచ్చి సిగరెట్ తాగారని దానిని ఎస్సీహాస్టల్ వాచ్మెన్ ఫోటో తీసి సంబంధిత వార్డెన్ కు మరియు స్కూల్ ప్రిన్సిపాల్ కు పంపారని దానితో ప్రిన్సిపల్ మందలియడంతో తమ తల్లిదండ్రులకు ఎక్కడ చెప్తారు అని భయంతో పురుగుల మందు సేవించి ఆత్మహత్య ప్రయత్నం చేశారని అందిన సమాచారం కానీ స్కూల్లో టీచర్ను ఫోన్లో సంప్రదించగా అసలు వాళ్లు పది రోజుల నుంచి స్కూలుకు రావడంలేదని ప్రభుత్వ ఉపాధ్యాయులు తెలిపారు కానీ వార్డెన్ వారు సిగరెట్లు ఇతర అలవాట్లు ఉన్నారని దానితో మందలించడంతో ఇలాంటి ప్రయత్నం చేశారని చెప్పసాగాడు మరి ఇందులో ఎంత నిజం ఉందో ఎంత అబద్ధం ఉందో పూర్తి వివరాలు విచారణలో తెలియాల్సి ఉంది మరి హాస్టల్ వార్డెన్ పిల్లలు రాత్రి సమయాల్లో బయటకు వెళ్తుంటే ఏం చేస్తున్నారు మరియు పిల్లల స్కూల్ కి వెళ్లకుంటే వారిని స్కూలుకు పంపించే బాధ్యత వార్డెన్కాదా? ఒకవేళ పిల్లలు వినకపోతే వారి తల్లిదండ్రులను పిలిపించి వారితో కౌన్సిలింగ్ ఇప్పించాలి కానీ అవి ఏమి వార్డెన్ చేయలేదు అసలు వార్డెన్ హాస్టల్ రోజు వస్తున్నాడా లేదా అని గుసగుసలు వినబడుతున్నాయి మరి ఇదంతా జరుగుతున్న అధికారులకు తెలియకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆ వార్డు ప్రజలు మాట్లాడుకుంటున్నారు మరి ఇకనైనా అధికారులు స్పందించి అసలు ప్రభుత్వ బీసీ హాస్టల్ లో ఏం జరిగింది పిల్లలు ఆత్మహత్యానికి ఎందుకు పాల్పడ్డారు కారణాలను విశ్లేషించి తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న హాస్టల్ సిబ్బందిపై కూడా చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రజలు కోరుకుంటున్నారు అయితే ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఆనంద్ మనోజ్ ఇద్దరినీ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రధమ చికిత్స చేయించి తదుపరి వైద్య పరీక్షలు కరీంనగర్ పంపడం జరిగింది పరిశీలించిన వైద్యులు విద్యార్థులు క్షేమంగా ఉన్నారని వారికి ఇబ్బంది లేదని వైద్యులు తెలపడం జరిగింది ఇకనైనా అధికారులు ఉపాధ్యాయులు హాస్టల్లో ఉంటున్న పిల్లలపై శ్రద్ధ చూపి వారిని మంచి మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలని కోరుకుందాం

## జూలై 23న విద్యాసంస్థల బంద్... జయప్రదం చేయండి...

### వామపక్ష విద్యార్థి సంఘాలు



**నర్సంపేట, నేటి కేసరి నియోజకవర్గ ప్రతినిధి: జూలై 18**

వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్బి, పిడిఎస్యు, పి డి ఎస్ యు, ఏ ఐ డి ఎస్ ఓ, ఏఐపీఎస్యు ఆధ్వర్యంలో ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్ లోవిలేకరుల సమావేశం జరిగిందిఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులుఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి మార్త నాగరాజు లిఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష లికార్యదర్శులు దిడ్డీ పార్థసారథి, లధేళ్ల శరత్, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చుక్క ప్రశాంత్, లియార ప్రశాంత్ రెడ్డి, ఏఐఎస్ బి జిల్లా నాయకులు సూర్యతేజ, లిపిడియస్ యు జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్, పిడి ఎస్ యు లిజిల్లా సహాయ కార్యదర్శి సాయి లిరాజేష్, పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కొమ్మక రవి మాట్లాడుతూ లితెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడినీ అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారులి.డిమాండ్స్.ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి.విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి.ఖాళీగా ఉన్న టీచర్ ఎంఈఓ డిఇఓ, పోస్టులను భర్తీ చెయ్యాలి.ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలి.పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి.అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలి.బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి.విద్యార్థులకు ఆర్టీసీ లో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి.ఎం ఈ పి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి.పైన పేర్కొన్న డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి లివిద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విద్యార్థులు ,మేధావులు, కవులు ,కళాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారులి. బంధు జయప్రదం చేయాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ ఎఫ్ డి ఎస్ జిల్లా నాయకులు పోలబోయిన రాజు, ఎస్ ఫ్ ఐ జిల్లా కమిటీ సభ్యులు చెరుకు రాజేష్, పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి డి వినయ్, పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు రాంబాబు ఏ ఐ డి ఎస్ ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుడి తల్లి మొదటి వర్ధంతికి హాజరైన తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారులు.



నర్సంపేట జూలై 18 నేటి కేసరి నియోజకవర్గ ప్రతినిధి ఉప్పు వెంకటేశ్వర్లు

నర్సంపేట పట్టణంలోని ద్వారక పేటలో నివాసం తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు నర్సంపేట గౌన్ అధ్యక్షులు మిట్టపల్లి అంజయ్య తల్లి మొదటి సంవత్సరం వర్ధంతిని నిర్వహించారు. వారి తల్లి వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి తెలంగాణ ఉద్యమకారుల ఐఖ్య వేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు పంజాల వెంకట్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు తొలి దశ మలిదశ ఉద్యమకారులు హాజరై శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి మద్ది కాయాల రాంబాబు, జిల్లా అధ్యక్షులు సంగేమ్ మహేందర్, తొలి దశ ఉద్యమకారుడు తౌటి లక్ష్మీనారాయణ, నర్సంపేట మండల అధ్యక్షులు కొర్ర గవ్వర్ సింగ్, రాజకుమార్ చేన్నారావు పేట మండల ఇన్చార్జి జన్ను రవి, దుగ్గొండి మండల అధ్యక్షులు జొన్న శ్రీనివాస్, తిక్క శ్రీనివాస్, ముత్యం కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిటి రోడ్డుపై కేజీవిల్ ట్రాక్టర్

**చిన్నశంకరంపేట, జూలై 18, నేటికేసరి**



మండలంలోని మిర్జాపల్లి నుండి నార్సింగి 44వ జాతీయ రహదారి కి కలిసే రోడ్డుపై కొంతమంది కేజీవిల్ ట్రాక్టర్ పోవడంతో బీటీ రోడ్డు పెచ్చులోడుతూ గుంతలుగా పడతాయని గ్రామస్తులు అంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బీటీ రోడ్డు నిర్మించడంతో ఈ రోడ్డు వెంబడి ఇలాంటి కేజీవిల్ ట్రాక్టర్స్ నడవడంతో రోడ్డు గీతలు బడి తారు లేచిపోయి గుంటలుగా మాడంతో వర్షాకాలం ఈ నీటి గుంతలో నీళ్లు నిలవడంతో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి రోడ్ల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు... ఉప్పు రియాన్సీ పటేల్...

### శుభాకాంక్షలు తెలిపిన నేటి కేసరి యాజమాన్యం



**ఖానాపురం, నేటి కేసరి, జూలై 18:** వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో ఉప్పు భారతమ్మ-చంద్రయ్య మనవరాలు రియాన్సీ పటేల్ పుట్టినరోజు సందర్భంగా నవభారత్, నేటి కేసరి, తెలంగాణ కేసరి పత్రికల యాజమాన్యం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి చిన్నారిని ఫోన్లో ఆశీర్వదించారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి -ఎంపీడీవో దామోదర్



**చిన్నశంకరంపేట , జూలై 18, నేటికేసరి**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలని ఎంపీడీవో దామోదర్ అన్నారు..శుక్రవారం డే డ్రై కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని అంబాజీపేట గ్రామంలో ఇండ్ల మధ్య పరిసరాలను పరిశీలించారు.ఇంటిలోని నీటి కుండిలను పరిశీలించి బీజింగ్ వేసి శుభ్రపరచుకోవాలని ఆ తర్వాత నీటి నిలువలు ఉంచుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇంటింటికి ఐదు చెట్లు నాటాలని సూచించారు., కార్యక్రమంలో ఆశ వర్కర్లు పంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

## తహసిల్దారును సన్మానించిన దళిత సంఘాల నాయకులు



**చిన్నశంకరంపేట, జూలై 18, నేటికేసరి**

చిన్నశంకరంపేట మండల కేంద్రానికి తాసిల్దారుగా వచ్చిన మాలతి ని శుక్రవారం దళిత సంఘాల నాయకులు తహసిల్దార్ మాలతి, డిప్యూటీ తాసిల్దార్ ప్రభుదాస్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కృపావతి యాదగిరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు తొంట దుర్గాపతి, ఉపాధ్యక్షులు బందెల సుధాకర్, దేవానంద్, మాజీ వార్డ్ మెంబర్ కర్రె సత్తయ్య, తదితరులుఉన్నారు.

# మందుబాబులు బీ కేర్‌ఫుల్..




**హైదరాబాద్ – నేటి కేసరి ప్రతినిధి**

నగరంలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయి. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణం నిర్లక్ష్యపు డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడమేనని పోలీసులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రమాదాలకు చెక్ పెట్టేందుకు హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడిపే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహిస్తున్నారు.

నగరంలో రోజురోజుకు పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. మందేసి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమయ్యే డ్రైవర్ల పనిపట్టేందుకు ఇకపై పగటి పూట కూడా డ్రంక్ అండ్ డ్రైవ్‌లు టెస్ట్‌లు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగానే బుధవారం హైదరాబాద్‌లోని మింట్? కాంపౌండ్? ప్రాంతంలో హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ స్పెషల్? డ్రైవ్?లో నగర ట్రాఫిక్? జాయింట్? సీపీ జోయల్? డేవిస్ సైతం? పాల్గొని డ్రంక్ అండ్ డ్రైవ్‌లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, మందుబాబులను పట్టుకునేందుకు? సిటీ ట్రాఫిక్? పోలీసుల ఆధ్వర్యంలో ఈ ఆకస్మిక డ్రంక్? అండ్? డ్రైవ్? తనిఖీసు నిర్వహిస్తున్నట్టు చెప్పారు.ప్రమాదాల నివారణకు చర్యలు..డ్రంక్ అండ్? డ్రైవ్ అంటే వీకెండ్స్ నైట్ మాత్రమే చేస్తారు అనే భావనలో నగరవాసులు ఉన్నారని ఆయన అన్నారు. ట్రాఫిక్ సమస్యల కారణంగా రాత్రి పూటల్లో ఈ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కానీ కొందరు పగటి పూట కూడా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని ఆయన వివరించారు. అయితే, గత జూన్ నెలలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తుండగా ఓ స్కూల్ బస్సు డ్రైవర్ మద్యం సేవించి పట్టుబడ్డారని ఆయన తెలిపారు ఇదొక్కటే కాదు ఇలా మొత్తం 35 మంది పాఠశాల బస్సు డ్రైవర్లు ఈ తనిఖీల్లో పట్టుబడటం తమను ఆశ్చర్యానికి గురిచేసిందని ఆయన వివరించారు.ఈ క్రమంలోనే డ్రంక్? అండ్? డ్రైవ్? వల్ల కలిగే ప్రమాదాలను నివారించేందుకు ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలనే ఆలోచనతోనే డేటైంలో కూడా ఈ తనిఖీలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా.. వాహనాల రద్దీ తక్కువగా ఉండే ప్రాంతాల్లో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. వీటితో పాటు ఇలాంటి కేసులను తగ్గించేందుకు రాబోయే రోజుల్లో మరిన్ని చర్యలు చేపడతామన్నారు.

మైనర్లు డ్రైవింగ్‌లో దొరికితే.. 25 ఏళ్ల వరకు నోలైసెన్స్.. మరోవైపు మైనర్?లు డ్రంక్ ఎండ్ డ్రైవ్?లో పట్టుబడితే కట్టిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరంలో మైనర్ డ్రైవింగ్?పై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు ఆయన తెలిపారు. గడిచిన కొన్ని రోజులుగా ఇప్పటి వరకు సుమారు 4,500 మైనర్ డ్రైవింగ్ కేసులను నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. 2,800 వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ఆర్టీవో అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. 863 వాహనాల రిజిస్ట్రేషన్‌లను రద్దు చేశామన్నారు. మైనర్ డ్రైవింగ్?లో పట్టుబడితే వాళ్లకు 25 ఏళ్ల వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాకుండా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలో ఇప్పటివరకు సుమారు 30వేల డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని.. అందులో వెయ్యి మందికి పైగా జైలుకి వెళ్లి వచ్చారని ట్రాఫిక్ సీపీ వెల్లడించారు.

## ఉద్యోగం వదిలి వచ్చి పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయణం..



ఒంగోలులో దారుణం చోటు చేసుకుంది. కట్టు తప్పిన కన్నకూతుర్ని క్షణికావేశంలో తల్లిదండ్రులు గొంతునులిమి చంపేశారు. అనంతరం తేరుకున్న తల్లిదండ్రులు జరిగిన ఘోరానికి కన్నీటి పర్యంతమయ్యారు. అనుకోకుండా జరిగిన ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు కూతురు ఆత్మహత్య చేసుకుందని నమ్మబలికారు. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులకు విస్తుగొలిపే విషయాలు తెలిశాయి. అప్పటికే వివాహమైన వ్యక్తితో సంబంధం పెట్టుకున్న తమ కూతుర్ని మందలించినా ఫలితం లేకపోవడంతో ఆవేశంలో గొంతునులిమితే అది కాస్తా మరణానికి దారితీసిందని తల్లిదండ్రులు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు హత్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఒంగోలు నగరంలోని మంగమూరు రోడ్డులోని జర్నలిస్ట్ కాలనీ 1వ లైన్‌లో కన్న కూతుర్ని తల్లిదండ్రులు గొంతునులిమి చంపేసిన ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. ఈనెల 15వ తేదిన రాత్రి పది గంటల సమయంలో ఈ దారుణం చోటు చేసుకుంది. అనంతరం తమ కూతురు ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించేందుకు తల్లిదండ్రులు ప్రయత్నించి విఫలమయ్యారు. పోలీసుల విచారణలో తామే కూతురి గొంతునులిమి హత్య చేసినట్టు తల్లిదండ్రులు ఒప్పుకున్నట్టు ఒంగోలు తాలూకా సిఐ విజయ్‌కృష్ణ తెలిపారు.పెళ్లైన వ్యక్తితో కూతురు ప్రేమాయనం.. నివాసం ఉంటున్న పల్నాటి రమేష్, లక్ష్మీ దంపతులకు ఇద్దరు కుమార్తెలు. పెద్ద కూతురికి పెళ్ళి చేశారు. చిన్న కుమార్తె 23 ఏళ్ళ అనూష డిగ్రీ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఓ ప్రయివేటు సంస్థలో కొన్నాళ్ళు ఉద్యోగం చేసింది. కొంతకాలంగా తల్లిదండ్రులతో కలిసి ఇంటి దగ్గరే ఉంటోంది. ఈ క్రమంలో ఎదురింట్లో ఉంటున్న ఓ పెళ్ళైన వ్యక్తితో ప్రేమలో పడింది. ఇది తెలుసుకున్న తల్లిదండ్రులు అనూషను మందలించారు. పెళ్లైన వ్యక్తిని తమ కూతురి జోలికి రావద్దంటూ హెచ్చరించారు. అయినా అనూష అదే వ్యక్తిని తిరిగి కలుసుకుంటుందని తెలుసుకుని ఈనెల 15వ తేది రాత్రి 10 గంటల సమయంలో మందలించారు. ఈ క్రమంలో అనూషకు తల్లిదండ్రులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది. దీంతో ఆగ్రహించిన తల్లిదండ్రులు క్షణికావేశానికి గురై అనూష గొంతు నులిమారు. ఈ పెనుగులాటలో అనూష ఊపిరి ఆగిపోయింది.ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం. కూతురు చనిపోవడంతో భయపడిపోయిన తల్లిదండ్రులు అనూష ఆత్మహత్య చేసుకున్నట్టు చిత్రీకరించారు. అదేరోజు రాత్రి 11 గంటలకు చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకున్నట్టు వేలాడదీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ఆగస్టు 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న 'బకాసుర రెస్టారెంట్'




తెలుగు సినీ ప్రియులకు ఈ ఆగస్టు 8న 'బకాసుర రెస్టారెంట్' పేరుతో ఓ ప్రత్యేక విందు సిద్ధమవుతోంది. ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికీ మంచి విందు భోజనం ఆరగించిన అనుభూతి కలుగుతుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. తన నటన, డైలాగ్ డెలివరీతో ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు పొందిన క్యారెక్టర్ ఆర్టిస్ట్, కమెడియన్ ప్రవీణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ చిత్రంలో వైవా హర్ష టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు. కృష్ణభగవాన్, షైనింగ్ ఫణి (బమ్‌చిక్ బంటి), కేజీఎఫ్ గరుడ రామ్, శ్రీకాంత్ అయ్యంగార్, ఉప్పెన జయకృష్ణ, వివేక్ దండు, అమర్, రామ్‌పటాస్, రమ్య ప్రియ, ప్రాచీ ఠాకూర్, జబర్దస్త్ అప్పారావు తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఎస్.జె. శివ దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ చిత్రాన్ని ఎస్.జె. మూవీస్ పతాకంపై లక్ష్మయ్య ఆచారి, జనార్థన్ ఆచారి నిర్మిస్తున్నారు. హంగర్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఆగస్టు 8న ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమవుతోంది. ఇటీవల విడుదలైన ఈ చిత్రంలోని పాటలు, ట్రైలర్‌కు మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా దర్శకుడు ఎస్.జె. శివ మాట్లాడుతూ, హంగర్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ సినిమాలో ప్రతి సన్నివేశం ప్రేక్షకులకు థ్రిల్లింగ్‌తో పాటు వినోదాన్ని కూడా పంచుతుంది. ఓ ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో రూపొందుతున్న ఈ చిత్రం తప్పకుండా అందరినీ అలరిస్తుందనే నమ్మకం ఉంది. సినిమా ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మీ హృదయాలను హత్తుకునే ఎమోషన్‌ను అందిస్తుంది. సినిమా చూసిన ప్రతి ఒక్కరూ మంచి సినిమా చూశామనే సంతృప్తిని పొందుతారు అని తెలిపారు. నిర్మాతలు మాట్లాడుతూ, ఆగస్టు 8న అత్యధిక థియేటర్స్‌లో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నామని వెల్లడించారు. ఈ చిత్రానికి డీఓపీ: బాల సరస్వతి, ఎడిటర్: మార్తండ్.కె.వెంకటేష్, సంగీతం: వికాస్ బడిస, ఎగ్జిక్యూటివ్ నిర్మాత: వినయ్ కొట్టి, ఆర్ట్ డైరెక్టర్: శ్రీ రాజా సీఆర్ తంగాల, పీఆర్ఓ: ఏలూరు శ్రీను, మడూరి మధు లుగా వ్యవహరిస్తున్నారు. 'బకాసుర రెస్టారెంట్' ఆగస్టు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ వినూత్నమైన కామెడీ ఎంటర్‌టైనర్ ఎలాంటి విజయాన్ని సాధిస్తుందో వేచి చూడాలి.

# జూనియర్ రివ్యూ..




నటీనటులు: కిరీటీ, శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావురమేష్, అచ్యుత్ రావు, సత్య, వైవా హర్ష తదితరులు
దర్శకత్వం: రాధాకృష్ణారెడ్డి
నిర్మాత: రజనీ కొర్రపాటి
సమర్పణ: సాయి శివానీ
సినిమాటోగ్రఫీ: సెంథిల్ కుమార్
మ్యూజిక్: దేవీ శ్రీ ప్రసాద్
బ్యానర్: వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్
విడుదల తేదీ : జూలై 18

పారిశ్రామికవేత్త గాలి జనార్దన్ రెడ్డి తనయుడు కిరీటి రెడ్డి కథానాయకుడిగా ఎంట్రీ ఇచ్చిన చిత్రం జూనియర్. వైరల్ వయ్యారి పాటతో ఫుల్ వైరల్‌గా మారిన ఈ కుర్రాడు జూనియర్‌తో నటుడిగా ఎంట్రీ ఇచ్చాడు. శ్రీలీల, జెనిలియా డిసౌజా, రవిచంద్రన్, రావురమేష్, అచ్యుత్ రావు తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు రాధాకృష్ణారెడ్డి దర్శకత్వం వహించగా.. సాయి శివానీ సమర్పణలో వరాహి చలన చిత్ర, సాయి కొర్రపాటి ప్రొడక్షన్ బ్యానర్‌లపై రజనీ కొర్రపాటి నిర్మించారు. తెలుగుతో పాటు కన్నడ భాషలో ఈ చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ సినిమా ఎలా ఉంది అనేది ఒకసారి రివ్యూలో చూద్దాం.

కథ..జయనగరం గ్రామానికి చెందిన కోదండపాణి (రవిచంద్రన్) మరియు శ్యామల దంపతులకు లేటు వయసులో పుట్టిన బిడ్డ అభి (కిరీటీ రెడ్డి). అయితే దురదృష్టవశాత్తు అభి పుట్టిన వెంటనే తల్లి శ్యామల మరణిస్తుంది. అప్పటి నుంచి కోదండపాణి అభిని అన్నీ తానై అభిని ప్రేమతో పెంచుతాడు. ఒక క్రమంలో కొడుకుపై అతి ప్రేమ చూపించడం వలన ఆ ఇష్టం అభికి చిరాకును తెప్పిస్తుంది. దీంతో తండ్రికి దూరంగా కాలేజీ చదువుల కోసం సిటీకి వెళతాడు. అక్కడే స్ఫూర్తి (శ్రీలీల) అనే అమ్మాయిని చూసి తొలిచూపులోనే ప్రేమలో పడతాడు. అయితే బీటెక్ పూర్తి చేసిన తర్వాత స్ఫూర్తి చేసే కంపెనీలోనే జాబ్ తెచ్చుకుంటాడు అభి. ఈ కంపెనీకి బాస్ అయిన విజయ సౌజన్య (జెనీలియా)కి అభి అంటే అస్సలు పడదు. తొలిరోజే అభి తన ప్రవర్తనతో సౌజన్య కోపం తెప్పిస్తాడు. ఇదిలావుంటే సౌజన్య కంపెనీ నిర్వహిస్తున్న విజయనగరం గ్రామంలో తాము ఇచ్చే ఫండ్స్ విషయంలో భారీ కుంభకోణాన్ని అభి బయటపెడుతాడు. దీంతో ఈ విషయంపై విజయనగరం వెళ్లాలని కంపెనీ పెద్ద అయిన గోపాల్ (రావు రమేష్) సౌజన్యను, అభిని ఆదేశిస్తాడు. అయితే వీరిద్దరూ విజయనగరం వెళ్లాక అక్కడ ఏం జరిగింది. విజయనగరం గ్రామంతో విజయ సౌజన్యకు ఉన్న సంబంధం ఏంటి? విజయకు అభికి ఉన్న రిలేషన్ ఏమిటి? అనేది తెలియాలంటే ఈ సినిమా చూడాల్సిందే.

విశ్లేషణ...చేసింది మొదటి చిత్రమే అయిన చూడడానికి అలా అనిపించకుండా నటించాడు కిరీటి రెడ్డి. ఈ సినిమా కోసం కిరీటి కష్టపడిన తీరు.. స్క్రీన్‌పై ప్రతి ఫ్రేమ్‌లోనూ కనిపించింది. ఇక దర్శకుడు రాధాకృష్ణ రెడ్డి ఒక కొత్త హీరో పరిచయానికి అవసరమైన అన్ని కమర్షియల్ హంగులను కథలో పొందుపరిచాడు. తండ్రి-కొడుకు, తండ్రి-కూతురు, అన్నయ్య-చెల్లెలు సెంటిమెంట్లను కలిపి ఒక రెగ్యులర్ డ్రామాను సృష్టించాడు. దర్శకుడి ఆలోచనను కిరీటి తన అద్భుతమైన ఎనర్జీతో మరో స్థాయికి తీసుకెళ్లాడు. రొటీన్ కథ, కథనంలోని అనేక లోపాలను కిరీటి తన టాలెంట్‌తో సరిదిద్దే ప్రయత్నం చేశాడు. ఈ సినిమాలో ప్రత్యేకించి కొత్తదనం ఏమీ లేదు. ఇది కేవలం ఒక రెగ్యులర్ కమర్షియల్ ఫ్యామిలీ డ్రామా మాత్రమే. సినిమాలోని మొదటి భాగం కాలేజీ నేపథ్యంతో సరదాగా సాగుతుంది, కానీ రెండో భాగం రొటీన్ సెంటిమెంట్ అంశాలతో లాక్కొచ్చే ప్రయత్నం చేశారు. రెండో భాగంలో "వైరల్ వయ్యారి" పాట లేకపోతే సినిమా పరిస్థితి ఇంకోలా ఉండేదనిపిస్తుంది. మొత్తంగా చెప్పాలంటే, ఇది పక్కా మాస్ ఫార్మాట్‌లో రూపొందించిన కమర్షియల్ సినిమా.

నటినటులు..నటీనటుల విషయానికి వస్తే.. కిరిటీ అన్ని రకాలుగా అదరగొట్టారు. తాను అభిమానించే జూనియర్ ఎన్టీఆర్ ప్రభావం ఎక్కువగానే కనిపించింది. ముఖ్యంగా డ్యాన్స్ విషయంలో మాత్రం కిరీటి అదరగొట్టేశాడు. ప్రతి సాంగ్‌లోనూ కిరీటి స్టెప్పులకి థియేటర్లో గట్టిగానే రెస్పాన్స్ వస్తుంది. మరీ ముఖ్యంగా వైరల్ వయ్యారి సాంగ్‌లో శ్రీలీలకి గట్టి పోటీ ఇచ్చాడు హీరో. నార్మల్‌గా శ్రీలీల స్టెప్పులేస్తుంటే పక్కనున్న వాళ్లని చూడటం చాలా కష్టమంటూ ఫ్యాన్స్ అంటారు.. కానీ వైరల్ వయ్యారి పాటలో మాత్రం ఎవరిని చూడాలిరా అన్నట్లుగా డ్యాన్స్ చేశాడు కిరీటి. అలాగే చాలా ఏండ్ల తర్వాత ఇండస్ట్రీలోకి వచ్చిన జెనీలియా తన నటనతో ఆకట్టుకుంది. హీరోయిన్ శ్రీలీల ఛాలెంజింగ్ పాత్రలో ఒదిగిపోయింది. రవిచంద్రన్ సెంటిమెంట్‌ను గుప్పించాడు. సినిమాను భావోద్వేగంగా మార్చడంలో తన వంతు పాత్రను నూటికి నూరుశాతం పోషించాడు. రావు రమేష్ మరోసారి బలమైన సపోర్టింగ్ రోల్‌లో మెప్పించారు.

సాంకేతిక రంగం..దేవి శ్రీ ప్రసాద్ అందించిన సంగీతం సినిమాకు పెద్ద ప్లస్ పాయింట్ అని చెప్పవచ్చు. ఒక నటుడికి హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి కావాల్సిన బీజీఎంని ఈ సినిమాలో దేవిశ్రీ అందించాడు. అలాగే సెంథిల్ కుమార్ సినిమాటోగ్రఫీ అద్భుతంగా ఉంది, ప్రతి ఫ్రేమ్‌ను అందంగా చూపించాడు. అవినాష్ కోల్లా ఆర్ట్ వర్క్ సూపర్‌గా ఉంది. గ్రామీణ వాతవరణం, కార్పోరేట్ ఆఫీస్, కాలేజీ న్విరాన్‌మెంట్ అవినాష్ కోల్లా చక్కగా డిజైన్ చేశారు. వారాహి బ్యానర్ కూడా ఎక్కడ కాంప్రమైజ్ అవ్వకుండా సినిమాను నిర్మించింది.చివరిగా "జూనియర్" సినిమాను ఒక్క మాటలో చెప్పాలంటే, ఇది ఒక రెగ్యులర్ సెంటిమెంట్‌తో కూడిన ఫ్యామిలీ డ్రామా. ఒక కొత్త హీరోను సినిమా రంగానికి పరిచయం చేయడానికి అవసరమైన అన్ని కమర్షియల్ అంశాలలో కిరీటి ఫస్ట్ క్లాస్‌లో పాస్ అయ్యాడు. అతని నటన, డ్యాన్స్, మరియు ఫైట్స్ ఒక డెబ్యూ హీరోగా ఆకట్టుకున్నాయి. సినిమాలో ఎంటర్‌టైన్‌మెంట్ పుష్కలంగా ఉంది. అదే సమయంలో, సెంటిమెంట్ డోస్ కూడా ఎక్కువే. అంచనాలు లేకుండా సినిమాకి వెళితే మంచి పైసా వసూల్ సినిమా అవుతుంది.

# మోస్ట్ పాపులర్ ఇండియన్ సెలబ్రిటీలుగా ప్రభాస్, సమంత



ప్రముఖ మీడియా సంస్థ ఆర్మాక్స్ ప్రతినెల దేశంలోని సెలబ్రిటీల గురించి సర్వే నిర్వహించి.. టాప్ పొజిషన్‌లో ఉన్న సెలబ్రెటీల జాబితాలను విడుదల చేస్తుందన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే జూన్ నెలకు సంబంధించిన మోస్ట్ పాపులర్ మేల్, ఫిమేల్ స్టార్స్ సర్వే జాబితాను ఆర్మాక్స్ వెల్లడించింది. ఈ లిస్ట్‌లో ప్రభాస్ టాప్ ప్లేస్‌లో నిలిచాడు. ప్రభాస్ తర్వాత మోస్ట్ పాపులర్ నటులలో తమిళ నటుడు దళపతి విజయ్ దక్కించుకున్నాడు. ఆయన తర్వాత ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ మూడో స్థానం సంపాదించారు. పుష్ప సిరీస్‌తో ఆయనకు దేశవ్యాప్తంగా ఫాలోయింగ్ పెరిగిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత బాలీవుడ్ బాద్ షా షారుఖ్ ఖాన్ నాలుగో స్థానంలో, తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ ఐదో స్థానంలో నిలిచారు. అలాగే మహేశ్ బాబు 6 స్థానంలో, జూనియర్ ఎన్టీఆర్ 7వ స్థానంలో, రామ్ చరణ్ 8వ స్థానంలో, అక్షయ్ కుమార్ 9వ స్థానంలో, నేచురల్ స్టార్ నాని 10వ స్థానంలో నిలిచారు.హీరోయిన్‌లలో స్టార్ సమంత మరోసారి అగ్రస్థానం సంపాదించి తనకు ఎదురు లేదని నిరూపించుకుంది. సమంత తర్వాత 2వ స్థానంలో అలియాభట్, 3వ స్థానంలో దీపిక పదుకొణె, 4వ స్థానంలో త్రిష, 5వ స్థానంలో కాజల్ అగర్వాల్, 6వ స్థానంలో సాయిపల్లవి, 7వ స్థానంలో లేడీ సూపర్‌స్టార్ నయనతార, 8వ స్థానంలో రష్మిక మందన్న, 9వ స్థానంలో కీర్తి సురేష్, 10వ స్థానంలో మిల్కీ బ్యూటీ తమన్నా నిలిచారు.

# రామాయణలో సీత పాత్రకి సాయి పల్లవినే తీసుకోవడానికి కారణం ఏంటి?



భారతీయ పురాణేతిహాసం రామాయణం దశాబ్దాలుగా ఇటు వెండితెరపై, అటు బుల్లితెరపై ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉంది. ఇప్పటికే తెలుగుతో పాటు వివిధ భారతీయ భాషల్లో రామాయణగాథ పలుమార్లు దృశ్యమానం అయిన విషయం తెలిసిందే. తాజాగా నితేశ్ తివారీ దర్శకత్వంలో రామాయణం 'రామాయణ' పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తున్నారు. రావణాసురుడిగా కన్నడ అగ్ర నటుడు యష్ కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే తొలిభాగానికి సంబంధించిన యాభైశాతం చిత్రీకరణ పూర్తయింది.2026 దీపావళి కానుకగా తొలి పార్ట్ విడుదల చేయనున్నారు.ఇండియన్ సినిమా హిస్టరీలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'రామాయణ' ఇప్పటికే అన్ని వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ పౌరాణిక చిత్రంలోని పాత్రల ఎంపిక, టెక్నికల్ టీమ్, విజన్ అన్ని కలిపి గ్రాండ్ లెవల్లో రూపొందుతోంది. ఇప్పటికే రిలీజ్ అయిన చిన్న గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ఇటీవల చిత్ర యూనిట్ కీలక విషయాలు వెల్లడించింది. ఇందులో ముఖ్యంగా రణ్‌బీర్ కపూర్ మరియు సాయిపల్లవి ఎంపికపై ఆసక్తికర విషయాలు తెలియజేశారు. రణ్‌బీర్‌ను రాముడిగా తీసుకోవడం వెనుక కారణం ఆయనలో ఉన్న అద్భుత నటనా నైపుణ్యం, సహజమైన ప్రశాంతత, ఆత్మవిశ్వాసం. రాముడి పాత్రక ఆయన సరిపోయాడని మేకర్స్ తెలిపారు.సాయిపల్లవిని సీతాదేవిగా ఎంపిక చేయడం వెనుక కారణం ఏంటంటే ఆమె గ్లామర్ పాత్రలకి దూరంగా ఉండటం, అందం కోసం ఎలాంటి సర్జరీలు చేయించుకోకపోవడం వంటి కారణాలే ప్రధానమని చెప్పారు. కృత్రిమ అందంకన్నా సహజత్వమే పెద్దదని, ఆమె రూపం ఆ పాత్రను నమ్మదగినదిగా చేస్తుందని పేర్కొన్నారు. రెండు పార్ట్‌లుగా రూపొందుతున్న రామాయణ మొదటి భాగం 2026లో దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. రెండో భాగం 2027 దీపావళికి విడుదల కానుంది అని ఇప్పటికే నిర్మాతలు ప్రకటించారు. 'రామాయణ' కోసం దేశం మొత్తం ఎదురు చూస్తోంది. పాత్రల ఎంపిక, కథా నిర్మాణం, టెక్నికల్ డిపార్ట్‌మెంట్ పై భారీ నమ్మకం నెలకొంది. పౌరాణిక ఇతిహాసాన్ని అత్యాధునిక టెక్నాలజీతో తెరపైకి తీసుకురాబోతున్నారు మేకర్స్.

విలేకరులు కావలెను.

నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నేటికేసరి జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నేటికేసరి
NETI KESARI TELUGU DAILY తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్
సెల్: 9849128915
Office Address: H.No. 1-1-562/1, Gandhi Nagar, Hyderabad - 20

NETI KESARI JATHIYA PATRIKA: Printer, Publisher and Owned by VAMSEE KESARI , Published from: H.No. 1-1-508/1/A, Gandhi Nagar, Mushirabad,Hyderabad-20,Telanagana State.
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S, Editor: VAMSEE KESARI ,RNI NO: TSTEL/2009/34268 Call: 7093220262. kesarivamsee97@gmail.com